నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 20-3-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:178 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

లూడో ఆడండి
ఉన్నదంతా ఓడండి
ఫకీరవ్వండి.

రేసు గుర్రాలు
గమ్యం చేరితే కోట్లు
కోటుకు తూట్లు.

మూడు ఏసులు
వస్తే ఆటలో బాసు
ముల్లే గల్లంతు.

చెల్లని నాణ్యం
చరిత్ర కానవాలు
నేడు అమూల్యం

వ్యసన ఊబి
ఆన్ లైను రెమ్మిగేమింగ్
ప్రాణాలు గోయింగ్

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజం

మార్చిలోనె రోజు రోజు
ముదురుతున్న ఎండ !
పంటలెండిన పేదలకు
లేదు ఎవరి అండ !
ఏ కుండ బోకె వంపిన
లేవు తాగు నీళ్లు !
ఏ చెరువు గట్టు తెంపిన
రావు సాగు నీళ్ళు !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

మేల్కొనే తరం కోసం మండుతున్న కాగడ షహీద్ భగత్ సింగ్ ...!

ఆరోజు డిసెంబర్ 13 ,1919 న జలియన్ వాలాబాగ్ లో రౌలత్ చట్టాన్ని నిరసిస్తూ పెద్ద బహిరంగ సభ జరిగింది. అది సహించలేని బ్రిటిష్ సామ్రాజ్య వాదుల కావలికుక్కలైన పోలీస్ ముష్కరులు దుర్మార్గుడైన జనరల్ డయ్యర్ అనే అధికారి ఆర్డర్‌తో జనసమూహంపై తూటాలవర్షం కురిపించారు. వందలాది మంది మరణించారు.వేలాది ప్రజలు క్షతగాత్రులయ్యారు.జలియన్వాలాబాగ్ రక్తసిక్తమయింది.

ఈ మారణకాండ జరిగిన కొన్నాళ్ళకు ఓ పన్నెండేళ్ళ బాలుడు జలియన్ వాలాబాగ్ కు వచ్చాడు . సభాస్థలం అంతా కలియజూశాడు. రక్తంతో తడిసిన మట్టిని పిడికిట్లోకి తీసుకొని అమరవీరుల తరుపున ప్రతీకారం తీర్చుకుంటానని శపథం చేశాడు. భద్రంగా భక్తితో ఆ మట్టిని సీసాలో నింపుకున్నాడు. ఆ బాలుడే భారత ప్రజల పౌరుషానికి ప్రతీకగా నిలిచాడు. నేటియువత, విద్యార్థుల హృదయాల్లో నిలిచి మేల్కొనే తరంకోసం నిరంతరం మండుతున్న స్వేచ్ఛాజ్వాల మహోన్నతమైన దేశభక్తుడు సర్దార్ భగత్ సింగ్, ఆయన మరణించి నేటికి 94 సం॥రాలు అవుతుంది.

గదర్ వీరుల పుట్టినిల్లు పంజాబులో సాంధా గ్రామంలో జిల్లా బంగా 28 – సెప్టెంబర్, 1907 న జన్మించాడు. తండ్రి: కిషన్ సింగ్ రైతు ఉద్యమ నాయకుడు. పినతండ్రి:అజిత్ సింగ్, లాలాలజపతిరాయ్‌కి కుడిభుజం. పినతండ్రి పరాక్రమాలు తాత అర్జున్ సింగ్ భగత్ సింగ్ కు చెబుతుండే వాడు.భగత్ సింగ్ 8 ఏళ్ళ వయస్సులో వుండగా గదర్ వీరుడు కర్తార్ సింగ్ ను బ్రిటిష్ ముష్కర ప్రభుత్వం ఉరితీసింది. ఆ వీరుని వీరగాథ ఇంటింటా చెప్పుకుంటున్నారు. కర్తార్ సింగ్ ధైర్యసాహసాలు, దేశం కోసం చేసిన త్యాగం భగత్ సింగ్ ని కదిలించి వేశాయి.

ప్రాథమిక విద్య పూర్తయ్యాక లాహోర్ దయానంద ఆంగ్లో వేదిక స్కూల్లో చేరాడు. తరువాత జాతీయ కళాశాలలో చేరాడు . అక్కడే భగత్ సింగ్ కు సుఖ్ దేవ్, యశ్ పాల్, భగవతీచరణ్‌లతో పరిచయ మయింది.టాల్ స్టాయ్, తుర్గనేవ్ విక్టర్ హ్యూగో రచనలు చదివాడు. ప్రపంచాన్ని కుదిపివేసిన పది రోజులు చదివాడు. సహాయ నిరాకరణోద్యమం ఉవ్వెత్తున నడుస్తున్న రోజులవి.కళాశాల వాతావరణం లో మరింత ఉత్తేజం పొందిన భగత్ సింగ్ సహాయ నిరాకరణ ఉద్యమంతో గొంతు కలిపాడు.కానీ దేశాన్ని కుది పేసిన ఆ ఉద్యమం గాంధీ దుర్మార్గమైన ఎత్తుగడ వల్ల చౌరీ చౌరా ఘటన సాకుతో అర్ధాంతరంగా ముగిసింది.లాహోర్‌లో భగత్ సింగ్ తదితరులు నౌజవాన్ భారత సభ స్థాపించారు. వ్యాయామం, కర్రసాము,తుపాకి శిక్షణ రాజకీయ తరగతులు మొదలగు కార్యక్రమాలకు కాలేజీ హాస్టల్ కేంద్రమయ్యింది.ఇది గుర్తించిన ప్రభుత్వం బలవంతంగా హాస్టల్ మూయించింది. భగత్ సింగ్ సుఖదేవ్ మరియు భగవతీ చరణ్ లపై నిఘా పెరిగి వారు పనిచేయటం ఆటంకమైంది. భగత్ సింగ్ అక్కడి నుండి ఢిల్లీ కోన్నాళ్ళకు కాన్పూరు చేరుకున్నాడు.

అక్కడ సచీంద్రనాద్ సన్యాల్ ఆజాద్ చంద్రశేఖర్ శివవర్మ భటుకిశ్వరదత్తు యింకా అనేక మంది విప్లవకారు పరిచయ మయ్యారు “ ప్రతాప్”అనే పత్రికలో కొన్నాళ్ళు పని చేశాడు.

ఉత్తరప్రదేశ్ పంజాబ్ బీహార్ మొదలైన ప్రాంతాల్లో ఉన్న యువకులు విప్లవ భావాలు గలవారు అందరూ ఒకటై “1924లో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్”ను కాన్పూర్‌లో స్థాపించారు. భగత్ సింగ్ నాయకత్వంలోని నౌజవాన్ భారత సభను అందులో విలీనం చేశారు.

హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్(హెచ్.ఆర్.ఏ) తమ కార్యక్రమాలకు తుపాకులు మందుగుండు సేకరించుకుం టుంది. ఆర్థిక వనరులకోసం 1925 ఆగస్టు 9న కాకోరి వద్ద రైలులో వెలుతున్న సర్కార్ ఖజానాను దోచుకోవడానికి ప్రయత్నం చేశారు. కాని విఫలమయ్యింది.ప్రభుత్వ గాలిం పులో రాంప్రసాద్ బిస్మిల్, సచీంద్ర సన్యాల్ మొదలైనవారు దొరికారు. భగత్ సింగ్, ఆజాద్, అష్ఫక్ ఉల్లాఖాన్ లు దొరకలేదు.భగత్ సింగ్ తిరిగి పంజాబ్ చేరుకున్నారు.

పంజాబ్ చేరిన భగత్ సింగ్ నౌజవాన్,భారత సభ సభ్యులను కూడగట్టి కార్యక్రమాలను పునరుద్ధరించాడు. కాన్పూర్‌లో తన అనుభవాలను హెచ్.ఆర్.ఏ కార్యక్రమాన్ని వారికి వివరించాడు.

పంజాబ్‌లో ఆనాటికీ కార్మిక వర్గ పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నాయి. లక్నోలో కాకోరికుట్రకేసు విచారణ మొదలయ్యింది.

తరువాత కాలంలో రాజేంద్రలాహిరి, అష్ఫక్ ఉల్లా ఖాన్ లు దొరికారు . 1927 లో ఏప్రిల్ 7 న కాకోరి కుట్రకేసులో రాంప్రసాద్ బిస్మిల్, రాజేంద్ర లాహిరి, రోషన్ సింగ్, అష్ఫక్ ఉల్లాఖాన్ లకు ఉరిశిక్ష సచీంద్ర సన్యాల్ కు యావజ్జీవ శిక్ష మిగిలిన వారికి కఠిన శిక్షలు పడ్డాయి.

ఉరిశిక్ష వార్త బయటవున్న హెచ్ ఆర్ ఎ నాయకత్వానికి విషాదవార్త అయ్యింది. 1927 వ సంవత్సరం మే నెలలో లాహోర్‌లోని పార్క్ లో భగత్ సింగ్ ను అరెస్టు చేశారు.నెలరోజులపాటు చిత్రహింసలు పెట్టారు.అయినా అవేవి భగత్ సింగ్ వజ్ర సంకల్పాన్ని నిలవరించలేదు. సాక్ష్యాధారాలు లేనందున విడిచిపెట్టారు. 1927 డిసెంబర్ లో కాకోరి పౌరులను ప్రభుత్వం ఉరితీసింది.

1928 ఏప్రిల్ నెలలో జలియన్ వాలాబాగ్ లో జరిగిన యువజన సభలకు భగత్ సింగ్ హాజరైనాడు. భగత్ సింగ్ సూచన ప్రకారం సంస్థ పేరు నౌజవాన్ భారత సభగా నిర్ణయించారు.

మహాసభ తరువాత కొద్ది రోజులకు “కీర్తి” పత్రికలో చేరాడు. అనేక వ్యాసాలు రాశాడు . కాకోరి పౌరుల మరణం అతనిని నిలువనియ్యలేదు.

“కీర్తి” నుండి విరమించుకొని ఉద్యమానికి పూర్తికాలం వినియోగించాడు . 1928 సెప్టెంబర్ లో ఢిల్లీలో సమావేశం ఏర్పాటు జరిగింది.

హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్‌కు బదులు సోషలిస్టు అనే పదం చేర్చి “హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్‌గా (హెచ్.యస్.ఆర్.ఎ.) మార్పు చేయాలన్న భగత్ సింగ్ సూచన ఆమోదం పొందింది.

రిపబ్లిక్ ఆర్మీని ఏర్పాటు చేసి దానికి నాయకుడుగా ఆజాద్ ను నియమించారు.

1928 అక్టోబర్ 30 న సైమన్ కమీషన్ లాహోర్ లో వచ్చిన సందర్భంలో లాలా లజపతిరాయ్ నాయకత్వాన వేలాది ప్రజల నిరసన ప్రదర్శన నిర్వహిస్తుంటే స్కాట్, సాండర్స్ లనే పోలీసు అధికారులు లాలాజీని తీవ్రంగా గాయపర్చారు

ఆ గాయాల వల్ల నవంబర్ 17 న పంజాబ్ కేసరి లాలాజీ మరణించాడు.లాలాజీ విప్లవకారులను మరింత రెచ్చగొట్టింది. డిసెంబర్ 17 కి కాకోరి పౌరుల సంస్మరణ దినం వారు ఉరికంబమెక్కి సంవత్సరమవుతుంది. సరిగ్గా ఆరోజునే లాలాజీ మరణానికి కారణమైన సాండర్స్ ను రాజగురు భగత్ సింగ్ లు కాల్చి చంపారు. ప్రతీకారం తీర్చుకున్నారు. బ్రిటిష్ అధికారులు హడలి పోయారు. మారు వేషాలలో రాజగురు,భగత్ సింగ్ తప్పించుకున్నారు. 1929 మార్చిలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేసి మీరట్ కుట్ర కేసు బనాయించారు.కార్మిక పోరాటాలను అణిచేందుకు పబ్లిక్ సేఫ్టీ బిల్లు, ట్రేడ్ డిస్ప్యూట్స్ బిల్లు అనే రెండు చట్టాలను బ్రిటిష్ ప్రభుత్వం తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తుంది. హెచ్.ఎస్.ఆర్.ఏ కేంద్ర కమిటీ సమావేశం జరిగింది. రెండుచట్టాలకు నిరసన వ్యక్తం చేసి దేశ ప్రజల దృష్టికి తీసుకు రావాలని నిర్ణయం జరిగింది.“నూరు పూలు వికసించనీ ఆలోచనతో 1929 ఏప్రిల్ 8 న పార్లమెంట్ లో ట్రేడ్’ డిస్ ప్యూట్ బిల్లుపై చర్చ జరుగుతుంది. భగత సింగ్ చేతిలోని బాంబు అధ్యక్ష స్థానం ఉన్న కుర్చీ వెనక బడింది. భయంకర శబ్దం, పొగలు పార్లమెంట్ కమ్ముకున్నాయి.రెండు బాంబులు భటుకేశ్వర్ దత్తు విసిరాడు. గందరగోళంగా అంతా పరుగులు తీస్తున్నారు. ఆ సభలో విటల్ భాయి పటేల్, మోతీలాల్ నెహ్రూ, మదన్ మోహన్ మాలవ్య,మొహ్మద్ అలీ జిన్నా తదితర భారతీయ నాయకులున్నారు.పొగల మధ్య కరపత్రాల వాన కురిసింది. “ఇంక్విలాబ్ జిందాబాద్” నినాదాలు మిన్ను ముట్టాయి. పారిపోవాలనే ఉద్దేశంలేని పౌరులను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసింది. ప్రభుత్వం 1929 జూన్ 12న ఇద్దరినీ విచారించి యావజ్జీవ శిక్ష విధించింది కోర్టు

.ప్రభుత్వంనిర్బంధ విధానాలను తీవ్రతరం చేసింది.జయగోపాల్, హంసలాల్ తదితరులు చిత్ర హింసలు భరించలేక రహస్యాలు వెల్లడించారు. ఆప్రూవర్లుగా మారారు. సుఖదేవ్,రాజగురు శివవర్మ జతిన్ దాస్ మరియు ఇంకా అనేక మంది దొరికిపోయారు. అందరిపై కలిపి లాహోర్ కుట్ర కేసు పెట్టారు. జైల్లోఉన్న భగత్ సింగ్ తదితరులు రాజకీయ ఖైదీల హక్కుల కోసం జైలులో నిరాహార దీక్ష ప్రారంభించారు. నిర్బంధాలతో ఈ దీక్షను అణచలేకపోయింది. ప్రభుత్వం 60 రోజుల ఉపవాసంతో జతిన్ దాస్ మరణించాడు.అయినా దీక్షలు ఆగలేదు.114 రోజులకు చేరింది. ఏ మాత్రం ఆలస్యం చేసినా ప్రమాదం తప్పదని ప్రభుత్వం లొంగివచ్చింది

ఈ లోగా మరికొందరు దొరికిపోయారు. వారిపై రెండవ లాహోర్ కుట్రకేసు పెట్టారు. పార్టీ నిర్మాణం దెబ్బతిన్నది. నాయకత్వం కొరత ఏర్పడింది. అయినా చేవతగ్గలేదు. ఆజాద్ చంద్రశేఖర్ వైస్రాయి లార్డ్ యిర్విన్ ని చంపాలని పథకం వేశాడు. బాంబు కొన్ని క్షణాల ఆలస్యంగా పేలటం వలన వైస్రాయి బ్రతికిపోయాడు. గాంధీ ఈ చర్యను పిరికివాళ్ళ చర్యగా అభివర్ణిస్తే సాయుధ పోరాటమే మార్గమని హెచ్.యస్.ఆర్.ఏ. ప్రకటించింది. లా హోర్ కుట్రకేసుల విచారణను రహస్యంగా జరపాలని లాహోర్ కుట్రకేసు ఆర్డినెన్స్ 1930 అనే ఆర్డినెన్స్ వచ్చింది. దాని ప్రకారం ముద్దాయిలను కోర్టుకు తీసుకరాసక్కరలేదు. డిఫెన్స్ అవకాశం లేదు. సాక్ష్యులు లేరు. అప్పీలు లేదు కాబట్టి ఆ కోర్టు తీర్పే అంతిమ తీర్పు . ఆ కారణంగా భగత్ సింగ్ తదితరులు తిరిగి నిరాహారదీక్ష ప్రారంభించారు. వారికి మద్దతుగా దేశంలోని జైళ్ళలో వున్న ఖైదీలందరూ నిరాహార దీక్షలు ప్రారంభించారు . ప్రభుత్వం కొన్ని కోర్కెలను ఒప్పుకొంది. ఎదురుచూస్తున్న తీర్పు 1930 అక్టోబర్ 7న ఊహించినట్టుగానే వచ్చింది . భగత్ సింగ్ రాజగురు ,సుఖ్ దేవ్ కు ఉరిశిక్ష మిగిలిన విప్లవకారులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్షలు విధించారు.

భగత్ సింగ్ ఉరిశిక్ష దేశంలో పెద్దఎత్తున ఆందోళనలకు దారితీసింది .ఈ మధ్యకాలంలో భగవతీచరణ్. మరణించాడు ఆజాద్ చంద్రశేఖర్ ‘వీరమరణం పొందారు.

దేశవ్యాప్తంగా విప్లవకారులు వీర మరణం పొందారు దేశవ్యాప్తంగా విప్లవకారులు ప్రతీకారం కోసం ఎదురుచూస్తున్నారు.ఈ పరిణామా లన్నింటితో భయపడిన ప్రభుత్వం భగత్ సింగ్ సహచరులను త్వరగా ఉరితీయాలనుకున్నది .

1931 మార్చి 5 న గాంధీ – ఇర్విన్ ఒడంబడిక జరిగింది . భగత్ సింగ్ తదితరుల ఉరిశిక్ష రద్దు చేయాలనే షరతు ఉండాలని కాంగ్రెస్ నాయకులు సైతం కోరారు . కాని గాంధీ ఆ షరతులను తిరస్కరించి ఉరితీసి మార్చి 24 న జరగనున్న కరాచీ కాంగ్రెస్ మహాసభలోపే తీయాలని కోరాడు.ఇర్విన్ అందుకు సంతోషంగా అంగీకరించాడు

మార్చి 23, 1931న భగత్ సింగ్ పదిహేనవ నెంబర్ బారక్ లో ఏం చేయాలి లెనిన్ జీవిత చరిత్ర చదువుచున్నాడు.ఎదురుగ నిలిచిన ఆంగ్లేయ అధికారి “సర్దార్జీ” ఉరితీయడానికి ఆర్డరొచ్చింది సిద్ధంకండి అన్నాడు.

కొద్దిగాగండి!ఒక విప్లవకారుడు మరొక విప్లవాకారుడితో మాట్లాడుతున్నాడుఅని చెప్పాడు.

రాత్రి 7:33 ని॥లకి నిద్రిస్తున్న విప్లవకారుల గొంతులకు ఉరి బిగిసింది.భగత్ సింగ్, సుఖదేవ్,రాజగురులు అమరులయ్యారు. ఉరి తీయ్యటంతో వారి ఊపిరి ఆగింది. కానీ మహోజ్వల ఉద్యమం ఆగలేదు. ఈ నాటికి విద్యార్థి యువజన ఉద్యమాలకు ఊపిరిలందిస్తోంది.ఈనాటి అర్థ వలస–అర్థ ఫ్యూడల్ వ్యవస్థ పరిరక్షకులై సామ్రాజ్యవాదులకు దేశాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్.

మతోన్మాదంతో అధికారాన్ని సాధించుకొని బి.జే.పి, ఆర్.ఎస్.ఎస్ వాదుల వరకు భగత్ సింగ్ కి జోహార్ చెప్తున్నారు. తామే నిజమైన వారసులమని ప్రకటించుకోవడానికి పోటీపడుతున్నారు

.ఇదంతా భగత్ సింగ్ యొక్క అచంచల దేశభక్తికి త్యాగనిరతికి ప్రజలు చూపే అభిమానాన్ని మోసపూరితంగా సొమ్ము చేసుకోవడం తప్ప మరొకటి కాదు.అసలు భగత్సింగ్ వారసులెవరు..

ఈ దోపిడీ వ్యవస్థలో నలిగిపోతున్న పీడిత ప్రజానీకం తమ తమ సంఘటిత శక్తిలో మిలిటెంట్ పోరాటాలు నిర్వహించి అంతిమంగా సాయుధ పోరాటాలతో సామ్రాజ్యవాద దళారి పెట్టుబడి దారులను తుదముట్టించి అధికారంలోకి వచ్చే వైపుగా కృషి సాగించేవారే భగత్ సింగ్ కు వారసులు కాగలుగుతారు,తప్ప మేము వారసులం అంటే మేము వారసులం అనుకునే వారందరూ కాలేరు.

(మార్చి 23/25 న భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా...)

–శోభరమేష్

తరతరాలుగా ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం సీఎం రేవంత్

–ఎస్సీ వర్గీకరణ తొలి అడుగు
–ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం మనదే
–విశ్వవిద్యాలయాల్లో వీసీలుగా అవకాశం ఇచ్చాం
–రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ నేతలు

హైదరాబాద్, మార్చి 19:ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో నేడు అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2నిమిషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు.

పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తరతరాలుగా ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ జరగలేదని గుర్తు చేశారు.

ఎన్నటికైనా ఎస్సీ సమాజం తమ ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకోవాలనే ఈ జాతికి న్యాయం చేశానన్నారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని భరోసానిచ్చారు. ఎన్నో ఏళ్ల చిక్కుముడికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పరిష్కారం చూపించామంటూ ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికీ సీఎంగా మీ వాడే ఉన్నాడని భావించాలని, ఎస్సీ కులాల సంక్షేమం, అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి మరింత ధైర్యం చెప్పారు.

రాహుల్ ను, కేబినెట్ ను అభినందించండి..

“నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్నా అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దావోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ చైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు.. పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీంకోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారు.

మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీంకోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ ను పెట్టి పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం. బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాదా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చి పోతమా.. ఓయూకి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగను వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టి కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం.. అని రేవంత్ పేర్కొన్నారు.

ఎస్సీ లకు రూ.40 వేల కోట్లు, బిసిలకు 11వేల కోట్లు కేటాయింపు..

హైదరాబాద్, మార్చి 19: తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025–26కి కేబినెట్ ఆమోదం తెలపగా.. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడం విశేషం. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యంగా, అంతఃకరణ శుద్ధితో ముందుకు వెళ్తున్నామని భట్టి తెలిపారు.

రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్

2025–26 ఏడాదికి రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను సభకు సమర్పిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు.

'సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి జోడు గుర్రాలు.. అంబేద్కర్ సూచించిన నైతిక విలువలు పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నాం. నిరాధార ఆరోపణలు చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సవాళ్లను అధిగమించాం' అని అన్నారు. ఇక ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.24 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారు.. బడ్జెట్ లో అగ్రపీఠం ఎస్సీ సంక్షేమానికి దక్కింది. ఈ బడ్జెట్‌లో వారి సంక్షేమం కోసం ఏకంగా 40 వేల కోట్లు కేటాయించారు. పంచాయితీ రాజ్ శాఖకు రూ.31,605 కోట్లు కేటాయించారు.. విద్య శాఖకు రూ.23,108 కోట్లు దక్కాయి. ఇక ఎస్టీ సంక్షేమానికి రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం–11,405 కోట్లు ఈ ఏడాది ఖర్చు చేయనున్నారు.. డిప్యూటీ సీఎం శాసన సభలో రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. 'రైతు భరోసాకు రూ.18000 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్, 40 లక్షల ఎకరాల్లో సన్న వడ్లసాగు విస్తరణ. ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య 8,332కు పెంపు, ఆయిల్ ఫామ్ సాగుకు టన్నుకు రూ.2000 అదనపు సబ్సిడీ, వడ్ల బోనస్ కింద రైతులకు రూ.1,206 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు: భట్టి

వైద్య కళాశాలలకు భారీగా నిధులు కేటాయించినట్లు భట్టి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. కొత్తగా 1,835 వైద్య చికిత్సలు ఆరోగ్యశ్రీలో చేర్చినట్లు పేర్కొన్నారు. దీంతో 90 లక్షల పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ లబ్ధి చేకూరుతుందని, ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ఖర్చును 20 శాతం పెంచామని భట్టి తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్

ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. 'స్కూల్స్ లో ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ తో పాటు ఉచిత వసతులు. గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంపు. విద్యార్థులకు ఉచితంగా సాయంత్రం స్నాక్స్ పథకం. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి రూ. 11,600 కోట్లు' కేటాయించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు భారీగా కేటాయింపు

ఆరు గ్యారంటీలలకు బడ్జెట్లో రూ.56,084 కోట్లని కేటాయించింది. రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు, చేయూత పింఛన్లకు రూ.14,861 కోట్లు కేటాయించారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి (ఆర్టీసీ బస్సు)కి రూ.4,305 కోట్లు కేటాయింపులు చేశారు. గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్) రూ.2,080 కోట్లను కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

రచయితలకు అవగాహన, పరిశీలన అవసరం

సాహితీవేత్త సుధామ, సినీ రచయిత పి.చంద్రశేఖర్ ఆజాద్‌కు సాహిత్య పురస్కారం ప్రదానం చేస్తున్న మట్టిగుంట వెంకటరమణ, అనిల్ అట్లూరి, ఆకాశవాణి విశ్రాంత ఉప సంచాలకుడు సీఎస్ రాంబాబు, బైస దేవదాసు, విహారి, సాహితీవేత్త బొడ్డపాటి చంద్రశేఖర్, డా॥ ఉష, అనిల్ కిషోర్ మునిపల్లె తదితరులు.

హైదరాబాద్, మార్చి 19: (నేటినిజం ప్రతినిధి):కవులు, రచయితలకు పరిశీలన, పరిశోధన, అవగాహన అవసరమని, అప్పుడే ఆ రచనలు కలకాలం నిలిచిపోతాయని వక్తలన్నారు. సోమవారం రాత్రి రవీంద్రభారతిలో ఎంవీ ఆర్ ఫౌండేషన్, కణ్వస ట్రస్ట్, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'కథారుషి' మునిపల్లె రాజు శతజయంతి సందర్భంగా సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. కవి విహారి అధ్యక్షతన జరిగిన సభలో సాహితీవేత్త సుధామ, రచయిత పి. చంద్రశేఖర ఆజాద్‌లకు సాహితీ పురస్కారాలు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా నేటినిజం సంపాదకులు బైస దేవదాసు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మునిపల్లె రచనలు చాలా గొప్పవన్నారు. వేదిక నిర్వాహకులు అనిల్ అట్లూరి, ఆకాశవాణి, విశ్రాంత ఉపసంచాలకుడు సీఎస్ రాంబాబు, అనిల్ కిషోర్ మునిపల్లె, సాహితీ వేత్త బొడ్డపాటి చంద్రశేఖర్ , మునిపల్లెరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదట మట్టిగుంట వెంకటరమణ అతిథులకు స్వాగతం పలికారు. మునిపల్లె రాజు గారి కూతురు డా॥ఉషాగారు రాజు గారి జీవితం, సాహిత్య కృషి గురించి వివరించారు.

చురక

నేరస్థులే సగం పైనా
నేడు రాజ్య పాలకులు
ప్రభుత్వాలు దారితప్పే
పాలనకు మూలకులు
పార్లమెంటు అసెంబ్లీల్లో
పెరుగుతున్న అపవిత్రం
ఇలాగైతే బాగుపడునా
ఇక దేశం ముఖచిత్రం

–వేల్పుల నారాయణ
9440433475

నేటి కందం– నేటికీ అందం

ఒకనాడు ముదము నొసగుచు
ప్రకటితమైనట్టి పిట్ట రక్షణకై–పి
చ్చుకల దినంబును ఘనముగ
సకలేశుడు మెచ్చురీతి జరిపించవలెన్ !!

(మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం)

–రాధశ్రీ
సెల్:9494481210

చ

నేటినిజం
సాహితీ కెరటాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 20-3-2025

సంబరాలు

విచ్ఛిన్నమవుతున్న
ఉమ్మడి కుటుంబాలు
ఆలనాపాలనా లేని
పిల్లల పెంపకాలు.

సహధర్మచారిణిని సంతోషంగా
ఉంచకపోతే ఎలా?
సంతానంపై ప్రభావం
పడుతుంది కదా

చదువులో
పాఠాలు
సంసారంలో
గుణపాఠాలు

వాయువులా
విస్తరించనీ
ఆయువులా
ఆదరించనీ.

పట్టాలపై
పరిగెత్తకు
ఇంటిగుట్టు
విప్పకు.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

గుండె జెండా

తన కనురెప్పల తీగలపై నుంచి
చల్లని చూపులపూలను నాపై జల్లి
నాలో కవిత్వంగా పరిమళిస్తున్న
అమ్మ కురులమేఘాలను
పసిపిల్లాడిగా మారిపోయి
నా లేత మునివేళ్ళతో స్పృశించాలనిపిస్తుంది!
అమ్మే నేలతల్లి!
అమ్మే పొలంతల్లి!
అమ్మే అన్నపూర్ణ!
అమ్మే దేశమాత!
అమ్మ గుండె నా దేశపు జెండా.

-బిక్కి కృష్ణ
8374439053

గోరటి వెంకన్న, బిక్కి కృష్ణకు కుసుమ ధర్మన్న పురస్కారాలు

గోరెటి వెంకన్న, బిక్కి కృష్ణలకు కుసుమ ధర్మన్న పురస్కారాలు ప్రదానం చేస్తున్న అతిథులు.

హైదరాబాద్, మార్చి 19: (నేటినిజం ప్రతినిధి): ప్రముఖ సాహితీవేత్త కుసుమ ధర్మన్న పేరిట పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమని వక్తలు అభివర్ణించారు. ఆదివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో కుసుమ ధర్మన్న కళాపీఠం ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, రచయిత బిక్కి కృష్ణలకు కుసుమ ధర్మన్న సాంస్కృతిక జాతీయ జీవన సాఫల్య పురస్కారాలు ప్రదానం చేశారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథులుగా సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, బైస దేవదాసు, ఆచార్య గౌరీశంకర్, జల్లివిద్యాధర్, డా॥ తరపట్ల సత్యనారాయణ, డా॥ ర్యాలీ శ్రీనివాస్, లయన్ భోగరాజు, విజయలక్ష్మి పంటిట్, సత్యనారాయణ తదితరులు పాల్గొని పురస్కార గ్రహీతలను సత్కరించి అభినందించారు. కుసుమ ధర్మన్న వారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. సమసమాజ నిర్మాణం కోసం కవులు, కళాకారులు పనిచేయాలని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన డా॥ కోయి కోటేశ్వరరావు మాట్లాడుతు కుసుమ ధర్మన్న జీవితం గురించి, సాహిత్య కృషి గురించి, తమ జాతిని తన తాతగారైన కుసుమ ధర్మన్న పేర "కుసుమ ధర్మన్న కళాపీఠం" ఏర్పాటు చేసి ప్రసిద్ధులైన వారికి పురస్కారాలు ప్రదానం చేయడం గొప్ప విషయమని రాధా కుసుమను వక్తలు అభినందించారు.

కుసుమ ధర్మన్న కళాపీఠం కార్యదర్శి. పి. బడేసాబ్ సభా సమన్వయం చేశారు.

"కుసుమ ధర్మన్న రచనలు-సాహితీ సమాలోచన" "కుసుమ ధర్మన్న కవన భేరి" పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు.

చివర రాదాకుసుమను ఘనంగా సత్కరించారు.

రెండవ సమావేశంలో పలువురు కవులు కవితాగానం చేశారు.

'కుసుమ ధర్మన్న కవనభేరి', 'కుసుమ ధర్మన్న రచనలు-సాహితీ సమాలోచన' పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు.

కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు రాధా కుసుమను సత్కరిస్తున్న అతిథులు.

వేల్కొల్పడానికి చేసిన ప్రయత్నాలను వివరించారు.

స్థిరాస్థులకు వారసులంటారు గాని 'సిర' అన్నులకు వారసులుండడం కొద్దిమందేనని,

సునితా విలియమ్స్

నేనిప్పుడు
భూగోళం భాషలో మాట్లాడుతున్నాను
ధైర్యం, సహనం
మొక్కవోని అనర్హ స్థైర్యం
మనకు తెలిసిన మాటలన్నీ
నీముందు పొల్లులే
వాటి అర్థాలు కూడా డొల్లలే.

మా ఊహకందని
ఒకానొక అగాధ శూన్యావరణం
మానవ జీవిత శరీర కణజాలాన్ని
అదుపు చేసుకునే
ఒక అమోఘ విచిత్ర విన్యాసం
అంతరిక్షంలోని
కొలతలన్నింటి పైనా
నీ అనుగుణ నైపుణ్య ధిక్కారం.

నీ గుండె
అగణిత స్పందనల కన్న గొప్పది
అక్కడి నుండి కనిపించే
ఇక్కడి నీలిబంతి సుందరవదనం
ప్రస్తుతం నీకో అనుభూతి,
నీ అపురూప సాహసం
మాకో అతీత అనిర్వచనీయ మనోజ్ఞ గీతి.

ఇక్కడ నీకు తెలియందేముంది
యుద్ధాలు, అగ్రపెత్తనాలు
మానవత్వ హననాలు
నువ్వొచ్చేసరికి
మరికొన్ని అసహజమరణాలు
రక్త సిక్త కవిత్వ చరణాలు
నువ్వులేని తొమ్మిది నెలల్లో
గ్లోబునిండా అంతులేని
వ్యాపార విషవీచికల విషమవిహారం.

ఇవాళ నీకు
నీ డాగ్స్ వైపు మనసు గుంజింది
భూమ్యాకర్షణ శక్తికన్నా
సెంటిమెంట్ బలీయమైందని
నిరూపించావు.

సునితా
నువ్వు మా మధ్యకు రాక తప్పదు
నీ పవిత్రమైన మనశ్శరీరాలు
భావితరాలకు నిస్సందేహాస్పదాలు
నీస్ఫూర్తి
మన దేశమనే చిన్న శకలానికే కాదు
యావత్ విశాల విహాయసానికే కాదు
గ్రహాలనే నిత్య చలనశీల విగ్రహాలకే కాదు
అఖిల ప్రాణికోటి అనే స్పెసీలన్నింటికీ
ఎనలేని ఉజ్వల కీర్తి నీది.
మనిషి అనే స్పెసీకి
రెంచు చేతులున్నాయి కాబట్టి
వాటితో నీకు నా శతకోటి నమస్కారాలు.
(హ్యైూమగామి సునితా విలియమ్స్)
సాంకేతిక కారణాల వల్ల 9 నెలలుగా
రోదసిలో చిక్కుబడిన సందర్భంగా)

-డా॥ఎన్.గోపి
సెల్:9391028496

అనుభవ సారం

ఎడారిలో పిడుగు పడినా
సముద్రంలో ఉప్పు మూట మునిగినా
కాదు మార్పుకు సంకేతం.
మార్పంటే..
ఒక నిప్పు కణం
కీకారణ్యాన్ని కాల్చి బూడిద చేసి
ఎడారిగా మార్చిన వేళ.
చినుకు రాలగానే
ఆ ఎడారి పులకరించి
ఒక నందన వనంగా
చిగురులు తొడిగిన వేళ.
ఓ గొంగళి పురుగు
ప్రకృతిలోని పలు రంగుల్ని
ఒక్కల నిండా పులుముకొని
సీతాకోకచిలుకగా అవతరించిన వేళ.
అలజడి రేగిన మనసులో
క్రమంగా ప్రశాంతత నెలకొన్న వేళ.
మంచి చెడుల నడుమ జరిగే
సంఘర్షణల సారమే అనుభవం.
అ అనుభవంలోంచి ఉదయించేదే
అసలైన మార్పు.
ఏ ఒక్క మార్పూ కాదు
అద్భుతాలకు ఉదయం
ఉత్పాతాలకు ప్రారంభం
సంస్కారానికి కనువిప్పు
సమస్యలకు పరిష్కారం.

రాయి కాదు మనిషి
మనసు మలిచిన మైనపు ముద్ద.
కదిలే కాలంతో పాటు మారడం
మనసు నైజం.
ప్రకృతి సహజం మార్పు
మంచి కోసమే మార్పైతే..
మనిషిని బట్టి మారుతుంది
మంచి అన్న పదానికి నిర్వచనం.
మార్పు మార్పుతో ఓ కొత్త మలుపు
మలుపు మలుపుకో అనుభవం
ఆ అనుభవ సారమే
మనిషి జీవితం.

-ఆచార్య కదారు వీరారెడ్డి
9392447007

మౌనశ్రీ మల్లిక్ 'మంటల స్నానం' పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణలో సాహిత్యప్రకాశ్, డి.శ్రీనివాసరాజు, బైస దేవదాసు, శ్రీమతి స్వప్న,మౌనశ్రీ మల్లిక్, డా॥ ఎన్.గోపి, డా॥ సుద్దాల అశోక్‌తేజ, దాస్యంసేనాధిపతి, శ్రీమతి నెల్లుట్ల రమాదేవి, శ్రీమతి మూర్తి శ్రీదేవి

మరిన్ని కవితా సంపుటిలను వెలువర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, భాసా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఉదయ సాహితీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి, బైస దేవదాసు, ఉదయ సాహితీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మూర్తి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. శ్రీమతి నెల్లుట్ల రమాదేవి పుస్తక సమీక్ష చేశారు. బయోకేమ్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ డి. శ్రీనివాసరాజుకు 'మంటల స్నానం' పుస్తకాన్ని మౌనశ్రీ మల్లిక్ అంకితం ఇచ్చారు. చివర మౌనశ్రీ మల్లిక్ -స్వప్న దంపతులను అతిథులు ఘనంగా సత్కరించారు. మౌనశ్రీ మల్లిక్ స్పందిస్తూ.. పల్లె నుండి పట్నంలో అడుగుపెట్టిన నాకు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, ఇష్టపడి కష్టపడుతు ఎందరెందరో మహామహుల ఆశిస్సులతో ఎదుగుతున్నానని వారందరికి నా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

డి. శ్రీనివాస్ రాజుకు 'మంటల స్నానం' పుస్తకాన్ని అంకితమిస్తున్న మౌనశ్రీ మల్లిక్.

హైదరాబాద్, మార్చి 19: (నేటి నిజం ప్రతినిధి): రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఉదయ సాహితీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి మౌనశ్రీ మల్లిక్ రచించిన 'మంటల స్నానం' పుస్తకావిష్కరణ సభను ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్.గోపి మాట్లాడుతూ.. మౌనశ్రీ మల్లిక్ రానున్న రోజుల్లో

మౌనశ్రీ మల్లిక్ దంపతులను సత్కరిస్తున్న అతిథులు.

సంగీతంతో మానసిక ఒత్తిడి దూరం

సాయిబాబాకు జ్ఞాపిక బహూకరిస్తున్న అతిథులు

హైదరాబాద్, మార్చి 19: (నేటినిజం ప్రతినిధి): మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు సంగీతం దోహదపడుతుందని ఎమ్మెల్సీ ఎస్. మధుసూదనాచారి అన్నారు. సోమవారం రాత్రి చంద్రతేజాలయ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగ రాయ గానసభలో లలిత సంగీత గాయకుడు పీవీ సాయిబాబాకు లలిత సంగీత స్వరరాగ మహా చక్రవర్తి బిరుదు ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సాయిబాబా ఎందరో గాయకులను తయారు చేశారన్నారు. ప్రముఖులు ఎంకే రాము, ఓలేటి పార్వతీశం, లంకా లక్ష్మీనారాయణ, చంద్రతేజ, శకుంతల, కల్యాణి, జ్యోతి, రేవతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సునందోక్తం

దండము అంటే కఱ్ఱ. సర్పము అంటే పాము. మారణము అంటే చంపడం.కర్రతో పామును చంపుట అని అర్థం.

విష పూరితమైన కట్ల పాము ,త్రాచుపాము లాంటివి అప్పుడప్పుడూ దారి తప్పి జనావాసాలలోకి వస్తూ వుంటాయి.అవి చిన్నవైనా, పెద్దవైనా వానిని చంపడానికి అనువైన ఆయుధం కర్రనే.అవి తలఎత్తే లోపు వాటికి మరీ దగ్గరగా పోకుండా దూరం నుండే చంపడానికి పొడగాటి కర్ర ఉపయోగపడుతుంది.అందుకే చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి అంటారు.

దీనిని వ్యక్తులుగా మనకు అన్వయించి చూస్తే ..పాము లాంటి దురలవాటు కానీ, దురాలోచన, స్వార్థం కానీ మనలోకి ప్రవేశిస్తుందని ఏమాత్రం అనుమానం వచ్చినా దాన్ని వెంటనే గుర్తించి సమూలంగా తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.దానికి కర్రలాంటి క్రమశిక్షణ చాలు.

అంతే కానీ మనల్ని మనం కఠినంగా హింసించు కోవాల్సిన అవసరం

దండ సర్ప మారణ న్యాయము

లేదు.

పామును చంపడానికి పొడగాటి కర్ర చాలు కానీ గొడ్డలి పట్టుకుని బయలు దేరాల్సిన అవసరం లేదు కదా!.

దీనినే మరో పార్శ్వంలో చూద్దాం.చిన్న సమస్య అయినా అది చిలికి చిలికి గాలి వానలా కాకుండా పెద్ద తరహాగా వ్యవహార దక్షతను కనబరిచి సమస్యను పరిష్కరించుకోవాలి.

చిన్నవే కదా అని నిర్లక్ష్యం చేస్తే అవి మన చేయి దాటి పోయే ప్రమాదమూ లేకపోలేదు.

కాబట్టి సమస్య అయినా,పామైనా, మనలో పొడసూపే విపరీత భావనలైనా ఆదిలోనే త్రుంచేటందుకు తగు ప్రయత్నాలు జరగాలి.ఇవన్నీ పాముల్లా విషపూరితమైనవి.కాబట్టి అప్రమత్తంగా ఉండాలి.

లేదంటే "గోటితో పోయేది గొడ్డలి దాకా పోతుంది.ఇలా ప్రతి న్యాయము వెనుక అంతర్లీనంగా మనకో హెచ్చరికతో పాటు హితకరమైన సందేశం ఉందని గ్రహించ వచ్చు.

ఇలా దండ సర్ప మారణ న్యాయమును సాధారణ ఉదంతాలకూ, మానవీయ జీవన విలువలకూ ఉపయోగించవచ్చు.

-పురిమళ్ల సునంద
9441815722

నానీలు

జీవితం రైలుకి
స్టేషన్ల బంధాలు
ప్లాటు ఫారాలపై
మమతల అందాలు

ఎంత చదివితే
అంతటి లోకం
గ్రంథం కాదది
జీవన కవాటం

రంగూ రంగస్థలం లేని
నిత్య ఏక్టర్స్
పార్టీ పదువుల్లో
ఆల్ రౌండర్స్

దృతరాష్ట్ర కౌగిట్లో
దేశం స్వారాజ్యం
గాంధారి శాపమై
కులం ముసలం

-డా॥శిరీష
సెల్: 98660 50220

పుస్తక సమీక్షలు

చిత్ర విచిత్రంగా పాఠకులను బంధించి, 'బంధ కవిత్వము'

'బంధ కవిత్వము' పేరిట వెలువరించిన ఈ అద్భుత చిత్ర బంధ కవిత్వము, సాహితీప్రియులకు ఎంతో ఆనందాన్నిస్తుంది. సామాన్యంగా పండితులు కూడా ఈ చిత్ర బంధాల జోలికి పోరు. అలా రచించిన వారిని మనం వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చును. ఈ బంధ కవిత్వంలో రేకా చిత్రాలను ముది గొండ వారు ఎంతో ప్రావీణ్యంతో చిత్రించి అందంగా అందించారు. ఈ చిత్ర బంధాలలో కవిత్వాన్ని ఆస్వాదించేవారికి ఒక అనిర్వచ నీయమైన సాహితీ సువాసనల పరిమళాలను ఆఘ్రాణించే అవకాశం దక్కుతుంది. ఈ పుస్తకంలో ద్విదళ పద్మ బంధము నుండి ప్రారంభమై 108 బంధాలను చేర్చి చివరగా గరుడ బంధముతో ముగించారు.



ప్రతులకు: ముదిగొండ శ్రీరామశాస్త్రి,
ఇ.నెం.15-19-370/1/బి,
బాలాజీనగర్, ఖానాపురం హవేలీ
ఖమ్మం-507 002
సెల్: 98663 05945

ఇక గర్భ బంధములో తేటగీతి గర్భ గోపనకందము, తేటగీతి గర్భ గోపన ఆటవెలది, కందగీత గర్భ చంపక మాల వంటి అపూర్వ ప్రయోగాల దొంతరలు మనకు కనిపిస్తాయి. ఈ పద్యాలు చదువుతూ వుంటే తెలుగు భాషలోని పద సౌందర్యాన్ని మనం తనివితీరా ఆస్వాదిస్తాము.

ఇక అక్షర బంధములోని పద్యాలు చదువు తుంటే భాషలోని సొగసులు కనిపిస్తాయి. శబ్ద బంధములోని పద భ్రమకము, శబ్దార్థ కందము, నానార్థ బంధ కందము, అంత్యానుప్రాసకందము, అచ్చ తెనుగు కందము వంటివి గిలిగింతలు పెడతాయి- చదువుతున్న కొద్దీ.. ఆశు పద్య పూరణ కందము చూస్తే మన ముదిగొండ శ్రీ రామ శాస్త్రిగారు పెట్టిన తేనీరు ఎంత పసందుగా వుందో మాటల్లో వ్రాయలేను. ఇదొక ఆంధ్ర పద్య వైభవ రచనగా కనిపిస్తుంది.

రేఖా చిత్రాలను శ్రీరామశాస్త్రిగారు అందంగా చిత్రించారు. పదాలను అందులో కడు రమణీయంగా ఇమిడ్చి గ్రంథ రచన సాగించారు మన శ్రీరాముడు, అర్ధాంగి సీత సహచర్యంలో. ఔ

ఇలాంటి గ్రంథాలను అందించడం సామాన్యులకు సాధ్యం కానిపని. అందుకే మన ముదిగొండ శ్రీ రామశాస్త్రిగారు అనమాన్యులు. వారికి నా అభినందనలు.

- డా॥ పులివర్తి కృష్ణమూర్తి,
సెల్: 99490 92761

వ్యాస మంజూష-జన్నాభట్ల నరసింహప్రసాద్

కవిశేఖర జన్నాభట్ల నరసింహ ప్రసాద్ సామాజిక సాహిత్య వ్యాస సంపుటి, వ్యాస మంజూషలో వ్యాసాలు, సమీక్షలు, కవితలు వర్తమాన సమాజ తీరు తెన్నులను పరిశీలనా త్మకంగా ప్రతిభింబింపచేస్తున్నాయి.

వివిధ పత్రికలలో ప్రచురింపబడిన వ్యాసాలు కావటంతో సంద ర్భానుసారంగా వైవిధ్యభరి తమైన ఇతివృత్తాలు ఆసక్తి కరంగా ఆకట్టుకొంటున్నాయి. కశ్మీర్ కార్చిచ్చుకు కారణమైన ఉగ్రవాదం, స్వదేశీ వస్తు వినియోగం, ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మ విజయం, జాతీయవాదంపై జరుగుతున్న కుట్ర వంటి అంశాలే కాకుండా నంపుంసక వర్గాల కొందరి వసూళ్ళ ఆగడాలు, రాజధాని రగడ, కరోనా నేపథ్య వలస బతుకులు, ఎన్నికలు వచ్చాయంటే, అమ్మమ్మగారి ఊరు ముచ్చట్లు కూడా ఈ సంపుటి వ్యాసాలలో చోటు చేసుకొన్నాయి.



ప్రతులకు:
జన్నాభట్ల నరసింహప్రసాద్
ఇ.నెం.1-207, ఫ్లాట్ నెం.7
అరవిందనగర్, నాగారం
హైదరాబాద్-500 083
సెల్:8297263741

సమకాలీన రాజకీయ లపై రచయిత స్పష్టంగా స్పందించారు. శరణార్థులుగా వస్తున్న ముస్లిమ్ యేతరులకు ఆశ్రయం కల్పించడం మన దేశ కర్తవ్యం అన్నారు.

పౌర సత్య సవరణ చట్టంపై ప్రతిపక్షాల వైఖరిని ఖండించారు. ఈ వ్యాస సంపుటిలో గిరిపుత్రుల గురువు శివరామిరెడ్డి, సాహిత్య సేవారవి దేవరాజు, రంగమార్తాండ నాగభూషణ శర్మ, కరుణామయి కమలాకర భారతి వంటి వారి సత్ప్రతిభ విశేషాలున్నాయి.

దేశ సంస్కృతి, సంప్రదాయం, కళలు, సాహిత్యం వారసత్వ విలువలను పరిరక్షించుకో వాలనే తపన, భారత్ సర్వతోముఖాభివృద్ధి సాధించాలనే ఆకాంక్ష వ్యక్త మవు తున్నాయి.

భక్తుల కల్పతరువు కొమరవెల్లి మల్లికార్జునస్వామి, ఆరోగ్యప్రదాత శ్రీ వైద్యనాథస్వామి, వంటి పుణ్య క్షేత్ర సందర్శనలున్నాయి. 23 గ్రంథ సమీక్షలున్నాయి.

కథా రచయితగా, నవలలు, నవలికల రచయితగా తెలుగునాట సుపరిచితులైన కవిశేఖర బిరుదాంకితులు జన్నాభట్ల నరసింహ ప్రసాద్ 16వ రచనా గ్రంథంగా ఈ వ్యాస మంజూష వ్యాస, కవితా, సమీక్షలను పొందు పరిచారు.

-జయసూర్య
సెల్:9440664610

మహిళా ప్రముఖులకు శ్రీ ధాత్రి పురస్కారాలు

పురస్కార గ్రహితలతో అతిథులు

హైదరాబాద్, మార్చి 19: (నేటినిజం ప్రతినిధి): శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లిలోని ఓ హోటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళా ప్రముఖులకు శ్రీ ధాత్రి పురస్కారాలను ప్రదానం చేశారు. సంస్థ 7వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా హైమావతి (ఫర్యావరణం), కావ్యరెడ్డి (ఫ్యాషన్ డిజైనర్), రాజరాజేశ్వరి (సంగీతం), రాధికా శ్రీనివాస్ (కూచిపూడి నృత్య గురువు)లకు పురస్కారాలను ప్రముఖ హరికథా కళాకారిణి పద్మశ్రీ ఉమా మహేశ్వరి పురస్కారాలు బహూకరించి అభినందించారు. ఉమామహేశ్వరి మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ రాణిస్తున్నారని ప్రశంసించారు. యువకళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రముఖ కవి రఘుశ్రీ, నిర్వాహకులు, రచయిత్రి పాలపర్తి సంధ్యారాణి, వ్యాఖ్యాత బుర్రా మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తొలి దళిత సాహిత్యోద్యమ కవి దున్న ఇద్దాసు

సభలో ప్రసంగిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

హైదరాబాద్, మార్చి 19: (నేటినిజం ప్రతినిధి): సాహిత్యం, సంస్కృతి, సామాజిక సమైక్యత కోసం కృషి చేసిన మహనీయులలో అగ్రగణ్యుడు దున్న ఇద్దాసు అని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో "ఎందరో మహానుభావులు' మదుర స్మృతులలో భాగంగా తొలి దళితకవి, తెలంగాణ వేమన దున్న ఇద్దాసు సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ఆచార్య బిరుదురాజు రామరాజు వంటి పరిశోధకులు ఇద్దాసును మాదిగ మహాయోగిగా కీర్తించారని, సుంకి రెడ్డి నారాయణరెడ్డి వంటి చరిత్రకారులు, సాహిత్య చరిత్ర రచయితలు ఇద్దాసును తొలి దళిత కవిగా గుర్తించారని అన్నారు. అచల యోగిగా, సంకీర్తనాకారుడిగా, తత్వకవిగా ప్రసిద్ధుడైన దున్న ఇద్దాసు అట్టడుగు కులాల్లో చైతన్యానికి బాటలు వేసిన మహనీయుడని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కళాపోషకులు వడ్లకొండ వెంకట్‌రావు, నటులు జంగయ్యగౌడ్, గానసభ కమిటీ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీలోకానికి ఆదర్శమూర్తి అంజయ్యగౌడ్

పుట్టింది ఏ మాత్రమూ, సాహితీ గంధం అంటే అవకాశము లేని గౌడ కుటుంబం. పెరిగింది తాటి చెట్లు ఎక్కి కల్లు సేకరించి పొట్ట పోసుకునే నిరుపేద కుటుంబం. **చదివింది ఆరవ తరగతి**. అయినా ఈ అపర కాళీదాసు తన కుల దేవతయైన రేణుకామాత అనుగ్రహం నిండుగా పొందగలిగాడు. **తాడి చెట్లు ఎక్కి కల్లు సేకరణే కాకుండా, పొందగలిగాడు. తాటి యాకులను పుటలుగా వాడి 'పుటం పెట్టిన బంగారం'లా ప్రకాశిస్తున్నారు శ్రీ బండకాడి అంజయ్యగౌడ్.** అష్టావధానం చేయగలిగారు. అష్టవధాన ప్రక్రియ బహు క్లిష్టమైనది. ఆయనను అవలీలగా ఈ రచయిత సాధ్యం చేసుకున్నారు. సాహిత్యంలో **'మకుటం'** అనబడే చందోబద్ధ పద్యాన్ని శతకాలు. ఉదాహరణ పద్యకావ్యాలు, కందగీత. గర్భ చంపకోత్పలములు, ఏకప్రాస పద్యాలు, మణిపూసలు అనబడు నేటి కాల ప్రక్రియలు గేయాలు, పెద్దలకే కాకుండా బాలలకై బాలగేయాలు– ఒక్కటనేమిటి– ఈ సాహితీ సన్మిత్రులు సరస్వతీ గళాన అలంకరించిన హారముల సంఖ్య 26 (ముద్రితములు) 7 అముద్రితములు. పండిత ప్రకాండుల మెప్పు పొందిన ఈ విద్వతిసాధ,కులు కులవృత్తికి గౌరవమిస్తూ మట్టకత్తి (కల్లు గీయటానికి ఉపయోగించే సాధనం) పడతారు. తాళ్ళు (తాటి చెట్లు)ఎక్కుతారు. తీరికవేళల్లో కవితలల్లుతారు.

లక్ష్మీసరస్వతి, శివుడు, వేంకటేషుడు, ఏడుపాయల వనదుర్గామాత ఆంజనేయులు కాళికామాత లాంటి దైవ సంబంధితాలే కాకుండా, నీతి గరిపే ధీనిధి, సూధీ శతకాలు, రచిస్తారు. దేశ రక్షణకు కనురెప్ప వేయక కాపాడే వీరజవానులను కూడా కవితాత్మకం చేసారు. సమన్యాయం చేకూర్చటానికా అన్నట్లు బాలలకు అర్థమయ్యే సరళమైన భాష, పదాలతో బాలల శతకము, బత్తీసలు (బాలల గేయాలు) వ్రాసి వారి యెడ కూడా తన ప్రేమానురాగాలకు ప్రకటించు కున్నారు. ప్రౌఢ కవిత్వము కాదు– చిన్నారులను కూడా అలరించగలరని నిరూపించుకున్నారు.

సాంప్రదాయ కవులవలె అంజయ్యగారు కూడా, తమ రచనలను 'శ్రీ'తో మొదలిడి దేవతాస్తుతి తర్వాతే, ఎన్నుకున్న విషయానికి వస్తారు. ఆటవెలది, తేటగీతి, చంపకమాల, ఉత్పలమాల,కందము, సీసము లాంటి జనరంజక బహుళ ప్రచారము గల ఛందో వృత్తాలే కాకుండా, బహు క్లిష్టమైన విభక్తి శతకము ఉదాహరణ కవిత్వము ఏకప్రాస (పుస్తకములోని పద్యములన్నింటికీ.. ఒకే ఒక అక్షరము ప్రాసగా ఉండే నియ మము)లను అలవోకగా అల్లుతారు. ఆదిశేషు నికైనా, అంజయ్యగౌడ్ ప్రతిభకు తెలియచెప్పుటకు సాధ్యము కాదను మాట అతిశయోక్తి ఎంత మాత్రమూ కాదు.

1–4–1965 (ఉగాది)న జన్మించిన కవి అంజయ్యగౌడ్‌లో ఉత్సాహము, నవ్యత, ఉరకలు వేస్తుంది. అరవయి ఏళ్ళు నిండిన ఈ యువ కవిని సహజంగానే పలు బిరుదులు, పురస్కారాలు కోరకనే వరించాయి.

స్థాలీపులాక న్యాయంగా అంజయ్యగారి కొన్ని కవితా మౌక్తికాలను, వాటి విశేష ప్రతిభను వివరిస్తాను. ఆంజనేయోదాహరణము (ప్రచురణ సంవత్సరము 2017).

తెలుగు సాహిత్యంలో ఉదాహరణ కవిత్వము ఒక చాటు ప్రబంధ విశేషము. దీనికి పాల్కురికి సోమన ఆధ్యుడిగా తెలుస్తున్నది. ఇది ఒక లగు కావ్యం విభక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రథమా విభక్తి మొదలుకుని, 8వ విభక్తి ఐన సంభోధనా విభక్తితో ముగుస్తుంది.

ఒక్కో విభక్తిలో మూడేసి పద్యాలతో మొత్తం 24 పద్యాల లఘు కావ్యమిది. మంగళకరమైన శ్రీకారముతో ప్రారంభించబడింది విభక్తి వృత్తము. కళళిక ఉత్కళికలు, ఆ, యా దేవతాస్తుతులను (సాధారణంగా) గావించుతాయి. ప్రతిపాదములో రెండు ప్రాసలుంటాయి.

ఉదా॥ లంకిణి గూలిచి, లంకను గాలిచి
భూమిజ జాడను రాముని తోడను
దెలిపిన వీరుడు కులగిరిధారుడు.

అంజయ్యగారు తన ఇష్టదైవమైన ఆంజనేయుని ఈ విబక్తులలో కొలిచి, చివరన అంకితాంకముగ ఆంజనేయుడినే స్తుతించారు. రేణుకోదాహరణము (ప్ర.సం. 2022) కూడా ఈ కోవకు చెందిన కృతి,

వనదుర్గా శతకము

(ప్రచురణ సంవత్సరము 2019) చందో బద్ధమైన కవిత్వమే కష్టమగు నేటి కాలానికి రచయిత, ఇందున్న 111 పద్యములను ఏకప్రాస.. 'వ' అక్షరముతో ఏడుపాయల (మెదక్ జిల్లా) వనదుర్గా భవానికి పద్య నైవేద్యమిడినారు.

ఆ అమ్మవారిని దర్శించుకున్నంతనే ఈ రచయితకు భావావేశము గ్రమ్మి ఆ అమ్మ వారిని నుతించుచు వ్రాసిన కావ్యం. వీరి మొట్ట మొదటి ఏకప్రాస కవిత్వము.

కేవలముగ నీ స్మరణం
చేవేలను జేయు నరున కేయాపదలున్
రావనునది సత్యము (38వ పద్యము)

అవును. అమ్మను గొలుచు భక్తుల మంచి చెడ్డలను చూచికొను బాధ్యత అమ్మదే కద! ఆచార్య కసిరెడ్డి వెంక టరెడ్డిగారి ముందు మాట విందు మూటను తలపిస్తుంది.

అష్టావధాని అంజయ్యగౌడ్ ఇదే సంవత్సరము వడిచర్ల సత్యంగారు సృష్టికర్తగా అలరారే మణిపూసల ప్రక్రియతో **"సహజ కవి మణిపూసలు'** అన్న పేరున నీతులు గరిపే 101 మణిపూసలను గ్రుచ్చి అందించినారు. చిన్న చిన్న పదాలతో చక్కని భావంతో తలిదండ్రులు, భక్తి–ముక్తి, దురాశ, కామక్రోధ లోభ వత్సరముల వంటి గుణములను వివరించు శతకమిది. ఈ ప్రక్రియలో రచయిత విధివ్రాతను, దురాశను కథలుగా చెప్పటం విశేషము.

'మణిపూస'లో 4 పాదాలుంటాయి. 1,2,4 పాదాలకు అంత్యప్రాసలో 10 లేదా 11 లేదా 12 మాత్రలు (ప్రతిపాదానికి) ఉండాలి. 3,4 పాదాలలో కవితా మెరుపు ఉంటుంది..

ఉదా।
పచ్చని ఆకుల చెట్లు
ప్రగతి అవి తొలి మెట్లు
చెట్లు లేక భూమాత
చల్లగ నుండుటదెట్లు.

ఏదో ఒక క్రొత్త ప్రయోగానికి గౌడ్‌గారు ఎంత త్వరగా adopt అవుతారో ఈ సంచిక తెలుపు తుంది.

వెంకటేశ్వర కళ్యాణము

(ప్ర.సం. 2021)

ఇందు కవి జన వినోదం కోసం తెలంగాణలో ప్రాచుర్యంలో ఉన్న యక్షగాన ప్రక్రియను పాటిం చారు. వినోదము సుసందేశము, విషయములుగా తీసుకుని వ్రాసినారు. నాటకానికి సాహిత్య పరిమళాలు అద్దితే అది యక్షగానం అవుతుందని అంటారు శ్రీ ఏనుగు నరసింహారెడ్డిగారు. దేవతలైన యక్షులు చేసే గానమే యక్షగానమయిందంటారు. సరళమైన తెలుగు వచనం, అవసరమని తోచిన చోట సంస్కృత పదప్రయోగం ఈ కవి ప్రతిభకు గీటురాయి.

కలలో వలచిన తలపులే.. ఆప్తమిత్రుడి ఆదేశం కాగా, వ్రాసినది శ్రీ యాదాద్రి వైభవము. ప్ర.సం. 2021. క్షేత్ర మహాత్మ్యము తెలుపు కావ్యము. 254 గద్యపద్యాల ఏకాశ్వాస ప్రబంధము. యాదగారి గుట్ట నరసింహస్వామి తెలంగాణ వారి ఆరాధ్య దైవము సరస సరళ, గంభీర మధురమైన శైలి ఈ కావ్యప్రత్యేకత. అల్ప సంఘటనలను అనల్పముగా చిత్రీకరించుట వీరి ప్రత్యేకత. చదివించిరి నను గురువులు.. చదువులలో సారమెల్ల చదివితి తండ్రీ! అన్న పోతన పద్యము– వీరి కలము ద్వారా

"చదివితి వేద శాస్త్రములు చక్కగ ఖగోళ శాస్త్రముల్..
చదివితి విష్ణువేమునకు సర్వమటంచును దానవాగ్రణీ!! (100వ పద్యము)" రూపుదిద్దుకుని భాసిల్లినది.

2024 సంవ్సరము. వీరియెడ శతక సంవత్సరమనదగునేమో.. కాళికా శతకము సరస్వతీ శతకము శివ చంపకోత్పలం శ్రీ లక్ష్మీ శతకములను అంజయ్యగౌడ్ వెలయించారు. తెలుగుసాహిత్యంలో శతకాల స్థానము అపూర్వము. రచయిత పై కావ్యాలలో ఆ, యా దేవతల భజించుటే కాక, పలు ప్రక్రియలు. గర్భకందము, గర్భగీతము (కాళికా శతకము) ఆత్మాశ్రయ శైలి (సరస్వతీ శతకము). **"త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుధం"** అన్న బిల్వాష్టకంలోని శ్లోకానికి ప్రతీకగా కంద, ఉత్పల తేటగీతి వృత్తాలో వ్రాయటం గౌడ్‌గారి అసమాన ప్రతిభకు, ఈ సహజ కవిని ఎంత ప్రశంసించినను అది తక్కువే అవుతుందేమో.. 101 పద్యాల శ్రీలక్ష్మీ శతకము పండిత పామర సులభగ్రాహ్యము.

అనుదినమును నీ స్మరణము
వినయముతో జేతునమ్మా.. అటూనే చివరి పాదములో కవి వరునిగాను" అనటంవీరి వినయ విధేయతలకు గొప్ప ఉదాహరణము. పద్యచివరి పాదమున. వరలక్ష్మీ సద్గుణ లక్ష్మి. జలధిజ లక్ష్మి వైభవలక్ష్మి, పూజిత లక్ష్మి, ధన లక్ష్మి, వైభవలక్ష్మి, జలధిజ లక్ష్మి అని ముగించుట కందానికే అందం చేకూర్చినట్లయింది.

దేవతల గొల్చుటే కాదు, బుద్ధులు గరపటములో కూడా అంజయ్యగారు అందె వేసిన చేయిననిపించుకున్నారు. వీరి సుధీమణి శతకం (ప్ర.సం. 2024) సుధీశతకము (ప్ర.సం.2023) పలు వృత్తాలలో, అఖిల జనానికి ఆనందం చేకూర్చారు. వీరి ధీనిధి శతకము ఏక వృత్తముతో (ఉత్పలమాల) 108 పద్యాలు వ్రాయటం కవి చంధస్సుపై 'పట్టు'ను ప్రకటిస్తుంది.

దేశ రక్షకులైన సైనికులను ప్రశంసించటం ప్రతి పౌరుని బాధ్యత. వారు కనురెప్ప వాల్చకుండ సరిహద్దుల కాపాడటంవల్లే మనం హాయిగా కనులు మూసి నిద్రించ గలుగుతున్నాము. వీరి సైనిక విజయం (ప్ర.సం.2024) మరో విభక్తి శతకము.

ఆకలను దాహమనరు
చీకటి వెలుగుల వెరువరు
రాయి ప్పలనగబోరు (పే.15) అంటూ ప్రతి హతులను ప్రతిఘటించి
యతి రథులయి అధిగమించి (పే.20)

అనటం వీరి జవానులకు ఒక గొప్ప ప్రశంస.

అంజయ్యగౌడ్‌గారు పైన చెప్పినట్లు యువతీ యువకులకే కాదు, రేపటి పౌరులైన నేటి బాలలకు కూడా వెన్నముద్దల వంటి గోరు ముద్దలు **"బాలల శతకం"** (ప్రచురణ సంవత్సరం 2018) అందించి అన్ని వయస్సుల వారికి సమన్యాయం చేకూర్చుతు న్నారు.

"వినుడు బాలులార వీనులలర" అన్న మకుటంతో వ్రాసిన 105 పద్యాలలో తనకు పిల్లల యెడ గల ప్రేమను ప్రకటించారు. కేంద్ర బాల సాహిత్య పురస్కార గ్రహిత–2022 బాల సాహితీ విజ్ఞాన సర్వస్వం శ్రీ పత్తిపాక మోహన్ ముందు మాట కమ్మని మిఠాయిమూట.

ఇంతటి ప్రతిభా శాలి, సాహితీమూర్తి శ్రీ బండకాడి అంజయ్యగౌడ్ గారికి, రాష్ట్ర, కేంద్ర సాహిత్య పురస్కారాలు ప్రకటించినట్లవు పించదు. నిన్న మొన్న కలం పట్టిన కవులకు ల(లా)భిస్తున్న వేళ కనీసము రాష్ట్ర ప్రభుత్వము వారైన ఈ కవిని గుర్తించుట సమంజసము. ఆరవ తరగతిలోనే ఆపేయవలసి వచ్చిన శ్రీ గౌడ్‌గారు అసలు బ్రతుకు విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. చేసినంత ప్రతిభ కనబరుస్తున్నారు. **ఒకటవ ఏప్రిల్ 2025** వరకు అంజయ్యగారు అవరుది ఏండ్లు పూర్తి చేసుకోబోతున్నారు. అట్టి పరిణతి ప్రాయుడు శ్రీ బండకాడి అంజయ్య గౌడ్‌గారికి అభినందనలు.



(శ్రీ బండకాడి అంజయ్యగౌడ్ షష్టిపూర్తి సందర్భంగా..)

– కూర చిదంబరం
సెల్: 8639338675





అంశం: పెంపకం2024 నుండి "అమరావతి సాహితీ మిత్రులు" ఫేస్ బుక్ వేదికగా డా. రావి రంగారావు నిరంతరాయంగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ లు.
2025 వర్క్ షాప్ లలో వచనకవిత /గేయం/ ఐదు పద్యాలు/ ఐదు మినీ కవితలు... ఏదో ఒక ప్రక్రియలో పాల్గొనవచ్చు...7వ వర్క్ షాప్ లో 30 మంది కవులు కవితలు పంపించారు.. వాటి నుండి 14 మంది పంపిన ఉత్తమ కవితలు ఎంచుకొనడం జరిగింది.

పెంపకం

చిన్ని మొక్కను తెచ్చి
ఇంటి ముంగిట గొయ్యి తీసి
మంచి ఎరువు నింపి మొక్కనాటి
దినదినము నీరు పోసి
చీడ పీడలు చేరనీక
సంరక్షణ చేసినట్లు...
బంక మట్టిని తెచ్చి
బాగుగా మర్దించి
సారెపై పెట్టి సరియైన వేగాన
తిప్పుతూ మంచి నాణ్యమైన
కుండ ఆకారముగ తీర్చి
ఆవమున బెట్టి కాల్చి గట్టిపరచి
తయారు చేసినట్లు...
మంచి పత్తిని తెచ్చి తీరుగా
దారము వడికి పోగులను ఏర్పరచి
మగ్గాన ఉంచి ఓర్పుతో నేర్పుగా
నాణ్యమైన బట్ట నేసి
మెరుపు రంగు లద్ది
వస్త్రముగా మార్చి అందించినట్లు...
మంచి ప్రణాళికతో
వసతికి తగినట్లు
మదిలోన చక్కగా
గదుల నిర్మాణ మూహించి
పునాదుల త్రవ్వించి
గట్టి రాయితోడ కట్టడము సాగించి
మంచి ఇంటిని కట్టి
గడెకారి యజమానికి అందించినట్లు...
చిన్న పిల్లలను ప్రేమతో
మంచి తిండి పెట్టి మమకార మేర్పరచి
మంచి చెడ్డలు వివరించి
చదువుసంధ్యలు చెప్పించి
మానవత్వము తోడ
బయట మేలగ వలసిన తీరులను నేర్పి
బ్రతుకు తెరువుకు తగిన నైపుణ్య మిచ్చి
పెంచి మంచి మనుషులుగా పెంచిన
మంచి అంతట నిలువగలదు...

–అనుముల బదరీనారాయణ,

మంచి బుద్దులు కొన్ని
నేర్పి పంపించాలి..
మనసు గెలిచే రీతి
మలచి పంపించాలి...
ఎవ్వరీ బిడ్డడని
ఎల్లరూ అడగాలి
మన పెంపకము చూసి
జగతింక మురియాలి..
మానవత్వపు నీరు
మొక్కపుడే పోయాలి..
మనిషి తత్వపు ఎరువు
పాదంత నింపాలి..
మౌనంగా పెరుగుతూ
మానుగా ఎదగాలి...
నీడనిచ్చే మహా
వృక్షమై నిలవాలి...
స్వార్థపు పాళ్లను
తగ్గించి పెంచాలి..
మానవత్వం తోటి
మనిషిని నింపాలి..
ఎవ్వరీ శిఖర మని
తలఎత్తి చూడాలి..
తలదించు పనులకు
తావివ్వకుండాలి..
ఓర్పు నేర్పు లన్ని
వద్దికగ నేర్పాలి..
వడిదుడుకు లెన్నున్న
ఒడ్డుకు చేర్చేలా....
తుప్పు పట్టని మేలి
కనకమై నిలవాలి..
తప్ప చేయని సత్య
ధర్మములు నేర్పాలి..
సంఘానికి ఎపుడు
బరువు కాకుడదు..
పరువు నిలబెట్టేటి
పౌరుడై నిలవాలి..
అట్టి రీతిలో మన
పెంపక ముండాలి...
ప్రపంచకము అంత
సంతసము చెందాలి.

–మేడిశెట్టి యోగేశ్వరరావు

నువ్వు వేసిన విత్తనం
మొక్క అయ్యింది
పెరుగు పెరుగు అంటూ
జుట్టుచ్చుకు గుంజకు,
అసలే ఊడిపోతుంది!
కృత్రిమ ఎరువులు వెయ్యకు,
నీకు నచ్చినట్టుండాలని
కత్తిరించకు,
ప్రేమతో పోషించు!
ఫలాలకి ఇప్పుడే
అత్యాశ పడకు,
అప్పుడప్పుడూ గమనించు!
అది మహావృక్షమై
నీకే నీడ ఇస్తుంది..

–దనుకొండ రవి ప్రసాద్

గతంలో ఇల్లు చిన్నదే,
అమ్మా నాన్న పెంచిన తీరు
మా మనసులకు విశాలంగా తోచేది..
నేడు ఇల్లు పెద్ద దయ్యింది..
మధ్యలో గోడలు వచ్చాయి..
నాడు ఒకరిమనసులో ఒకరం ఉండేవాళ్ళం,
నేడు మనసుల మధ్య రంగురంగుల గోడలు..
నాడు అమ్మా నాన్నల వద్ద నేను ఉండేవాడిని..
నేడు అమ్మా నాన్నలు నావద్ద వుంటున్నారని
సమాజంలో బదాయిగా చెబుతున్నాను..
ఇంటర్నెట్లో ముక్కూ మొహం చూడని
ఎందరో స్నేహితుల బాగోగులు అడగగలుగుతున్నాను.
పక్కరూములో అమ్మా నాన్నలు
యోగక్షేమాలు కనుక్కొనే సమయం లేదు నాకు..
పేరుకు అందరం ఓకే చిరునామాలో వుంటున్నాము..
వాస్తవంలో
ఎవరం ఎక్కడ ఎప్పుడు వుంటామో మాత్రం తెలియదు..
నాలో ఇపుడు భయం అలుముకుంది
నాన్న అమ్మతో అన్న మాటలు గుర్తొచ్చి..
తాను నాయనమ్మ,తాతను చూసుకొన్న తీరే
నేను గమనిస్తుంటానని.
సాంకేతికత నన్ను పెద్దలనుండి
మానసికంగా వేరు చేసిందా..
నా కొడుకులు ఎదగసాగారు..
నేను రేపు వారిదగ్గరే ఉండాలి..
నన్ను వారు ఏమి గమనించివుంటారు..
నేను నా వ్యక్తిత్వానికి ఒక్క చెంపదెబ్బ కొట్టాను..
నేను ఎన్నో చెంపదెబ్బలు తినడానికి
సిద్ధంగా వుండవలసినదేనా..

–అన్నాప్రగడ వేంకట నరసింహారావు

మనసు నాటిన విత్తనాలు...
మొక్కలుగా చిగురిస్తే...
ఆ పాశం నుండి పుట్టే ప్రేమే పెంపకం,
అందుకే పెంపకం అంటే...
నమ్మకం....
పెంచే వారికి ఉండే ఆశ...
పెంచబడేవారికి బాధ్యత,
అప్పుడే...
ఆ పెంపకం
ప్రపంచానికి ఆనందపు స్వరూపం...
పెంపకం ఒక స్థితికి రూపం
తరాలను బట్టి అది మారుతూ ఉంది,
ఒకప్పుడు పెంపకం
ఒక సంస్కృతికి చిహ్నం,
ఒక వారసత్వపు ఇజం,
ఒక నైతిక విధాన తేజం,
ఒక ఆశయానికి నిలువెత్తు నిజం...
అందుకే ఆనాటి పెంపకం
ప్రపంచానికి
కరుణని
ప్రేమని
అహింసని
ఉరికొయ్యని ముద్దాడగలిగే ధైర్యాన్ని
తుపాకినే వొణికించిన పిడికిలిని
తనువుని తృణప్రాయంగా
దానం చేయగల త్యాగాన్ని
మానవుడే మాధవుడు అని
చాటిన మానవత్వాన్ని
అందించింది...
ఈ విశ్వానికి,
ఇప్పటి పెంపకం...
ఒక అమ్మకం..
రెడీమేడ్ షాపులకు అంకిత మవటమే పెంపకం
ర్యాంకుల గోలతో రగిడిపోవటమే పెంపకం
మొబైల్ బానిసత్వమే పెంపకం
విలువలు లేని చదువులే పెంపకం
ఒంటరి బ్రతుకే పెంపకం
అమెరికాకి అమ్మేయటమే పెంపకం
పిల్లలకు డిగ్రీ సర్టిఫికెట్ వస్తే....
అమ్మా నాన్నలకి డెత్ సర్టిఫికెట్ వచ్చినట్లే,
మిషన్ లా మనం పెంచుతుంటే...
రోబోట్ లా మనల్ని వదిలేస్తున్నారు,
అందుకే ఇప్పుడు
మనిషి పెంపకం...
కోళ్ల ఫారం అయిపోతుంది,
ఇక్కడే ఒక్కసారి...
మన పెంపకాల గురించి అవలోకిద్దాం
ఎంతో
ఎదిగామని ఎగురుతున్నాం,
తప్పదు...
ఒకసారి మన చరిత్రని మనం అడుగుదాం
ఇంత గొప్ప చరిత్ర
ఇంత గొప్ప సంస్కృతి
ఇంత గొప్ప దేశభక్తి
ఇచ్చిన పెంపకాల సూత్రాలను
మళ్ళీ మనకి నేర్పించమని.

–శ్రీఅరుణం శ్రీనివాస్

పెంపకమంటే
నారుపోసి నీరుపోస్తే
సరిపోతుందా!
ఆలనా పాలనా చూడాలి...
అల్లరి చిల్లరి
నేస్తాలు చేరినట్టు
కలుపు మొక్కలు చేరుతాయి,
కొన్ని మంచితనం ముసుగేసుకుని
నమ్మించి ధ్వంసం చేసేవి
నీ పంట పోలికలతో
కోణంకి మొక్కలుంటాయి...
ఈర్ష్యాద్వేషాలతో
రగిలిపోయే వైరస్ లు
నీ పంటల బిడ్డలను
అనారోగ్యం పాలు చేసి
రసం పీల్చే పురుగులా
పీల్చుకు తింటాయి...
జాగ్రత్తగా
మంచి ప్రణాళికలతో గమనిస్తూ
ఒక్కొక్కటిని పెకలిస్తూ...
దండన ఔషధాలను
తగు మోతాదులో
పిచికారి చేస్తూ...
వివేక బలాన్ని అందిస్తూ
ఏపుగా ఆరోగ్యంగా
సంరక్షించుకుంటే
నీ సంసారంలో
సిరులు విరులు కురిసినట్టే!
బ్రతుకు ధన్యమైనట్టే!

–సత్యవతి కరాలపాడు

ఆ ఇంటి
ఆడపిల్ల, పుడుతూనే
'మహాలక్ష్మి' పుట్టింది
అని అందరితో
అనిపించుకుంది.
ఇంట్లో అందరికీ
"చిట్టి తల్లి" అయ్యింది .
అపరంజి బొమ్మలా
పెరుగుతూ పెరుగుతూనే
అమ్మచేసే పనులన్నీ
అలవోకగా చేసేసింది.
భారం గా ?కాదు
ఇష్టంతో ..బాధ్యతగా.
ఒక శుభ ముహూర్తాన
"పెళ్లి ఘడియ" వచ్చింది .
భర్త చేయి పట్టుకొని
మెట్టింటికి వెళ్లి పోయింది.
పుట్టి పెరిగిన గూడు
"బోసి" పోయింది.
శకుంతలని సాగనంపిన
కణ్వుడు లాగా
ఎప్పుడూ ఎంతో గంభీరంగా
ఉండే "నాన్న" ఉదాసీనుడైనాడు.
తన శరీరంలో ఒక భాగం
దూరమై పోయిందని
విలపించింది "అమ్మ".
అప్పటి దాకా పోట్లాడిన
"తమ్ముడు' ఒక్కసారిగా
పెద్దవాడిగా మారిపోయి
ఆమెకు ధైర్యం చెప్పాడు.
వీడలేక ,వీడలేక
గంపెడు జ్ఞాపకాల "తోడు"
వెంట రాగా
మెట్టింటికి వెళ్లిపోయింది.
మరుసటి రోజు నుండీ
కొత్త చోటును తన రాజ్యంగా
మార్చు కుంది.
భర్తకు "ప్రియ సఖి" గా
ఇంటి ఆడపిల్లలకు
ప్రాణ "స్నేహితురాలి" గా
పెద్దవారికి "ఆలంబన" గా
పనివారికి "అమ్మ" గా
మారిపోయింది.
అచ్చం వాళ్ళ "అమ్మలా"నే
ఇంట్లో అందరికీ
తల్లో "నాలుక" లా మారింది.
ఎంత ఆశ్చర్యం
ఒక ఆడపిల్ల పుట్టిన
కొద్ది రోజుల్లోనే ఎన్నెన్ని పాత్రల్లో
ఒదిగింది?
ఇది అమ్మాయిలకే సాధ్యం.
శారీరకంగా ఆమెను
"అబల" అంటారు
కానీ మానసికంగా "సబల".
ఆమె బేల కాదు, భవాని.
"అమ్మ తనం" ఆమె బలం.
వాళ్లమ్మ "పెంపకం"
ఎంత గొప్పది.
మర్యాద మన్నన
తెలిసిన పిల్ల అని అందరూ
అంటుంటే
ఆమె తల్లి ఎంతో గర్వ పడింది.
ఒకే ఇంటి పిల్లలైనా
"దితి" పిల్లలు రాక్షసులు అయితే
"అదితి" కుమారులు
దేవతలుగా పూజింపబడుతున్నారు.
పిల్లలను కనడమే కాదు
తీర్చి దిద్దడంలోనే ఉంది
అసలైన అమ్మతనం.

– శ్రీ శ్రీనివాస శాస్త్రి

మంచి బుద్దుల తోటి
మన్నసలు నేర్పాలి
ఎదుగుతున్న కొద్ది
ఒదగడం నేర్పాలి.
ఆస్తుల నివ్వచ్చు
ఐశ్వర్య మివ్వచ్చు
వగ పగలు ఎప్పుడూ
వారసత్వం గావు.
కుండీలో మొక్కెప్పుడు
కుదురుగా పెరగదు
పది కాలములపాటు
ఫలములా నివ్వదు.
రక్షణ ఒక్కటె ముఖ్యం కాదు
శిక్షణ గూడ తోడవ్వాలి.
విచ్చలవిడిగ పెరిగే కంటే
పక్క కొమ్మలను పరికించు
కలుపు మొక్కల నివారించు.
దండితనము తిండితోనే
సంకోచించక అందించు
సౌభాగ్యాన్ని ఆశించు
అందరి మేలు కాంక్షించు.
వెదురునైనా కాల్చి నప్పుడే
వేణువై అది పలుకుల నిచ్చి
సరిగమ లెన్నో పలికించు
అందరి మనసుల నలరించు.
వెనుక ముందు వివరించు
వెర్రి తలలను పరికించు
కన్న కలలను వినిపించు
కంటికి రెప్పల కనిపెట్టు
ఆశల సౌధం నిర్మించు.
అంతో ఇంతో అందరి కొరకు
ఎంతో కొంత మన కొరకు
పెంపక మంటే పేరుకు కాదు
పెద్దరికాన్నీ నిలబెట్టాలి.

– కొండ్రెడ్డి నాగిరెడ్డి

పిల్లల్ని పెంచే ...
తాతయ్య నానమ్మలది
ముసలి వాసన!
డే కేర్ సెంటర్ల దేమో
సుగంధ పరిమళం!!
పంపకాలు
పంపకా లప్పుడు
తలెత్తిన సమస్యతో
తెలిసొచ్చింది
ఆ తండ్రికి ...
తన పెంపకం
ఏ పాటిదో నని !
పాపం పెరిగింది
తన పెంపకమే
తనను శిక్షించింది!
అవును, అతను
పెంచి పోషించింది
ముఠా కక్షలనే!!
గారాబం
ఉందని, అదే పనిగా
నీరు పెట్టాడు!
ఉరకెత్తి
పైరు ఎండిపోయింది!!
పెంపకం గెలిచింది
అబ్బా ...
ఏం పెంపకం అంటూ
పొగిడారు అతన్ని!
బరిలో నిలిచి
గెలిచిన కోళ్లన్నీ
అతను పెంచినవే!!

–ధనుంజయ రెడ్డి

పిత్తనం విసిరేసి
మొలకెత్తితే చూట్టం కాదు
పెంపకమంటే.
నారును పద్ధతిగా వేసి
ప్రేమగా నీరును అందించటం
వ్యయం, సాయంతో
వ్యవసాయం చేయటం
ఋషిలా కాలాన్ని గమనిస్తూ
తగిన కృషి చేయటం
పీడ అనక తగిన సమయంలో
చీడలను అరికట్టటం.
పెరుగుదలలో
సరైన పోషణ లేక
తల వాలిపోకుండా చూడటం.
కలుపు మొక్కలను గమనిస్తూ
వాటిని కలుపుకోక పీకెయ్యటం.
నీ పంట పండిందని నలుగురూ
మెచ్చుకునేట్లు పంట పండించటం.
నీ సహితంగా
లోకానికి కూడా
హితం కలిగేట్లు చూడటం
అదీ పెంపకం అంటే.

–గోలి హనుమచ్ఛాస్త్రి

తల్లి వొడే తొలి బడనే నానుడి మరిచేసి
చిరుమొలక లనే నర్సరీల మధ్య నలిపేసి
నీతి కథలు వీర గాథలు ఏనాడో వెలివేసి
ఆది నుండే అర్భాటాలకే అగ్రపీఠ మేసేసి
పెంపక మంటే ఇదే నని సరదా పడదామా?.
ర్యాంకుల మార్కుల బరిలో నిరంతరం తోసేసి
కోచింగ్ కారాగారాల్లో నిర్విరామంగా మగ్గేసి
సహజ జ్ఞాన సంపద లన్నీ మదిలోనే అణిచేసి
ధనార్జనా సాధనాలుగా వారినే మలిచేస్తూ
పెంపక మంటే ఇదేనని సంబర పడదామా?.
సమతా మమతలకు మెరుగులు మరిచేసి
మానవతా దృక్పథాలను మరుగున పరిచేసి
అసూయా ద్వేషాలనే తుంచక వదిలేసి
అగ్రగామిగానే వెలగాలని ఆజ్యం పోసేస్తూ
పెంపక మంటే ఇదేనని మురిసిపోదామా?.
.ఆశల సౌధాలే పునాదులను వీడి తరలిపోతుంటే
అర్ధనారీశ్వరులనే పంపకమంటూ
వేరుగా పెడుతుంటే
కంటిపాపలే కనురెప్పలు వీడి బరువని పోతుంటే
కల్పవృక్షాలే నిరాశ్రయమై
వృద్ధాశ్రమానికి కదిలిపోతుంటే
పెంపకమంటే ఇదేనని సర్దుకుపోదామా?.
గాలివాటానికే కూకటివేళ్ళతో కుప్ప కూలుతుంటే
ఆశాదృక్పథ మన్నదే లేక అసాంతం వణికిపోతుంటే
ఆత్మస్థైర్యం కరువైన

భయంలో నుంచి భద్రతలోకి...

సామాజిక తత్త్వవేత్త, సుప్రసిద్ధ రచయిత తెలంగాణ రాష్ట్ర బి.సి. కమీషన్ తొలి ఛైర్మన్ బి.ఎస్.రాములుగారి సహచరి శ్రీమతి శ్యామలగారితో

రచయిత్రి పైడిమర్రి గిరిజ ముఖాముఖి..

ఏమీ మాట్లాడను అనుకున్న శ్యామలగారు తమ జీవితంలోని కష్టాలు, కన్నీళ్లు గడిచొచ్చిన క్రమాన్ని ఉద్వేగపూరితంగా చెప్పుకుంటూ వెళ్ళారు.

మహిళల కోసం, మహిళా దృక్పథంతో ఒక ప్రత్యేక కథా కార్యశాల నిర్వహించాలని ఎన్నాళ్లుగానో అనుకున్నాము. బండారు విజయగారు స్వయంసిద్ధ, యోధ కథా సంకలనాలు వెలువరించాక కార్యశాల నిర్వహణకై పూనుకున్నారు. అలా అందరినీ సంప్రదించి హైదరాబాద్ బుక్‌ఫేర్ ముగియగానే కథా వర్క్‌షాప్ 2024లోనే అనుకున్న ప్రకారంగా జరపాలని నిర్ణయించుకున్నారు. అలా హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్, కీసర సమీపంలోని బోగాపురంలో కథా వర్క్‌షాప్ ప్రారంభమైంది. మొక్కపాటి సుమిత్రగారు చాలాకాలంగా నిర్వహిస్తున్న ఆశ్రమంలో ఈ కథ వర్క్‌షాప్ జరిగింది. 35 మంది కథా రచయిత్రులు అనేక ప్రాంతాల నుంచి విచ్చేశారు. పరిచయాలు చేసుకోవాలని కోరినపుడు ఎవరి పరిచయం వారు చేసుకున్నారు.

ఈ కథా వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్స్‌గా సామాజిక తత్త్వవేత్త, సుప్రసిద్ధ రచయిత తెలంగాణ రాష్ట్ర బి. కమీషన్ తొలి ఛైర్మన్ బి.ఎస్.రాములు, శిరంశెట్టి కాంతారావు, సుబ్బారావు హాజరయ్యారు. పరిచయాలు అవుతున్నప్పుడు తాను ఏమీ చెప్పలేనని బి.ఎస్.రాములుగారి సహచరి శ్యామలగారు మిన్నకుండిపోయారు. అందరి పరిచయాలు పూర్తయ్యాక తాను కూడా పరిచయం చేసుకుంటానని ఉత్సాహంగా ఉద్వేగపూరితంగా ముందుకు వచ్చారు. ఏమీ మాట్లాడను అనుకున్న శ్యామలగారు తమ జీవితంలోని కష్టాలు, కన్నీళ్లు గడిచొచ్చిన క్రమాన్ని ఉద్వేగపూరితంగా చెప్పుకుంటూ వెళ్ళారు. అందరికి కన్నీళ్ళొచ్చాయి. కొండవీటి సత్యవతిగారు పిలిచి మరిన్ని వివరాలు కోరడంతో వివరంగా చెప్పారు. కథలకన్నా జీవితం ఎంత గొప్పగా మలుపులు తిరుగుతుంది అని అందరికీ ఉత్తేజం కలిగింది. చాలామంది కథా రచయిత్రులు శ్యామలగారి జీవితాన్ని కథలుగా, నవలగా రాయాలని ఇంటర్వ్యూలు చేయాలని అనుకున్నారు.

రెండు రోజుల కథా కార్యశాల మా అందరిలో సాన్నిహిత్యం పెంచింది. మధురానుభూతులను హృదయంలో పదిలపరచుకొని అందరం సెలవు తీసుకున్నాం. ఒక్కొక్కరి జీవితం ఒక కథ కన్నా ఆసక్తికరంగా చెప్పుకున్న ముచ్చట్లు, చర్చలు కథా రచన పట్ల మరింత కర్తవ్యం పెంచింది. నేను హైదరాబాద్‌కు చేరిన తరువాత శ్యామలగారిని వెంటనే ఇంటర్వ్యూ చేయాలనుకున్నాను.

అలా ఇద్దరి సమయం కుదుర్చుకొని కలుసుకోవడం జరిగింది. హైదరాబాద్‌లో ఈసీఐల్‌లో నేను, భాగ్‌లింగంపల్లి సుందర విజ్ఞాన కేంద్రం సమీపంలో గల బండారు విజయగారిని కారులో ఇద్దరం కలిసి బయలుదేరాము. అప్పుడు శ్యామల గారు వాళ్ల పెద్దకోడలు ఉంటున్న గచ్చిబౌలి సమీపంలో గల రాంకి టవర్స్‌కు బయలుదేరాము. శ్యామల గారి పెద్దకోడలు **సులేఖ** సాదరంగా ఆహ్వానించింది. పరిచయాలు, పరామర్శలు పూర్తయ్యాక ఏకాంతంగా నేను శ్యామల కలిసి అనేక విషయాలు మాట్లాడుకున్నాము. మేము మాట్లాడు తున్నంతసేపు బండారు విజయ, బి.ఎస్.రాములు, సులేఖగార్లు అవి ఇవీ మాట్లాడుకుంటూ ఉన్నారు. మా ఇంటర్వ్యూ పూర్తయ్యేసరికి వెజ్ బిర్యానీతో చక్కటి విందు భోజనం రడీ చేశారు పెద్ద కోడలు సులేఖ. జీవితంలోని కష్టాలు, కన్నీళ్ళు గురించి అవి దాటి రెండోతరం ఉన్నతంగా ఎదిగి స్థిరపడిన ఆనందం మా అందరిలో... కొడుకులే కాదు, కోడళ్లు కూడా ఉన్నత విద్యావంతులే...!

శ్యామల ఎన్ని కష్టాలు అనుభవించిందో, ఎలా వాటి నుండి జీవితం గడిచి వచ్చిందో! "అట్టడుగున పడి కన్నించని, కథలెన్నో కావాలిప్పుడు" అన్నాడు శ్రీశ్రీ. 80వ. దశకంలో స్త్రీ శక్తిసంఘటన వారు పూనుకొని "మనకు తెలియని మన చరిత్ర " పుస్తకాన్ని తెచ్చి ఉండకపోతే ఉద్యమంలో పని చేసిన ఎందరో మహిళలు మరుగున పడి ఉండేవారు. ఉద్యమంలోకి వెళ్ళిన వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొన్న కష్టాలు ఇబ్బందులు ప్రజలకు తెలియవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి వాళ్లలో బి.ఎస్. రాములు గారి సహచరి శ్యామల గారి గడిపిన జీవితాలు ''భయంలో నుంచి భద్రతలోకి" సాగిన జీవన గమనం చూద్దాం.

నమస్తే! శ్యామల గారూ! బాగున్నారా?

జ. నమస్కారమండీ! బాగున్నాము.

మీరు ఎప్పుడు? ఎక్కడ జన్మించారు?

తిండికి బాగా కష్టమయ్యేది. అన్నం ఉంటే కూర ఉండేది కాదు, కూర ఉంటే అన్నం ఉండేది కాదు. ఒక్కొక్కసారి ఉన్న అన్నం పిల్లలకు పెట్టి నేను నీళ్ళు తాగి పండుకు నేదాన్ని. నేను బొట్టు, పూలు పెట్టుకుంటే... "మొగడు ఎప్పుడో చచ్చి పోయి ఉంటడు" అని నాకు విన్పించేటట్లు అమ్మలక్కలు మాట్లాడుకునేటోళ్ళు. ఆ మాటలు నన్ను మరింత కుంగదీస్తుండే.

జ. 14 సెప్టెంబర్ 1954లో పుట్టాను. కరీంనగర్ జిల్లాలోని కోరుట్ల తాలూకాలోని పైడిమడుగు అనేది మా ఊరు.

మీ తల్లిదండ్రుల గురించి చెప్పండి.

జ. మా నాన్న పేరు చెన్న నారాయణ. మా అమ్మ పేరు చెన్న గౌరమ్మ. మేము ఎనిమిది మంది తోడబుట్టినోళ్ళం. నాకు ముగ్గురు అన్నలు, తరువాత నేను. నాకు ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు.

మీ విద్యాభ్యాసం గురించి చెప్పండి.

జ. మా వూరిలో గవర్నమెంటు స్కూల్ ఉండేది. కాని బాగా దూరం. మా ఇల్లు ఊరికి తూర్పుదిక్కున. బడి పడమర దిక్కున ఊరికొనకు ఉంటుంది. అందుకని నన్ను బడికి పంపలేదు. మా ఇంటిపక్కనే గల మా పెదనాన్న కొడుకు భీమ రాజన్న మూడో తరగతి దాక ఇంట్లనే బడి నడుపుతుండే. అక్కడికి పోయి కూర్చునేదాన్ని. ఆ తరువాత మా కుటుంబ మిత్రులు ప్రభాకర్ స్మిత దంపతులు శాతవాహన స్కూల్ నడిపేది. మా పిల్లలు బడికి పోయినంక నేను స్మిత మేడం దగ్గరికి పోయినపుడు చదువు పట్ల నాకున్న ఆసక్తిని గమనించి ఆమె నాకు చదువు నేర్పింది. ఇపుడు వార్తా పత్రికలు , కథల పుస్తకాలు చదువుతా.

మీకు ఎప్పుడు పెళ్ళి అయింది? మీ కుటుంబ వివరాలు చెప్పండి.

జ. మాకు 17 మే 1973లో మా పైడిమడుగులోనే పెళ్ళయింది. అప్పుడు నాకు 18 ఏళ్ళు. మా మామ పేరు మిట్టపల్లి నారాయణ. అత్తమ్మ పేరు బేతి లక్ష్మిరాజు, మరిది పేరు గోపాల్. అప్పుడు మా సారుకు (బి.ఎస్. రాములు) ఉద్యోగం కూడా లేకుండే... నాకు నలుగురు కొడుకులు.

మీ సారుకు ఎప్పుడు ఉద్యోగం వచ్చింది? ఎక్కడెక్కడ పనిచేశారు?

జ. 1975లో మా సారుకు ఉద్యోగం వచ్చింది. ఎలుగందల, హుజూరాబాద్, వేములవాడ, మల్యాల, రాయికల్‌లో పనిచేసి 2006 జులైలో రిటైర్ అయ్యాండు.

బిఎస్‌రాములుగారు ఎప్పుడు జైలుకు వెళ్లారు?

జ. మా ఆయనను 1984 జనవరిలో అకస్మాత్తుగా వచ్చి అరెస్టు చేశారు. జగిత్యాల నుండి తీసుకొని వెళ్లి కోరుట్ల లాకప్‌లో వారం రోజులు ఉంచారు ఏదో కేసు పెట్టి కరీంనగర్ జైలుకు పంపినారు. కరీంనగర్ జైల్లో మూడు వారాలున్నాడు. కోరుట్ల లాకప్‌లో ఉన్నప్పుడు మా చెల్లెలు సరోజ లంచ్‌బాక్స్ ఇస్తే మా మరిది చంద్రశేఖర్ స్టేషన్‌లో ఇచ్చి వస్తుండే. అప్పుడు మా చిన్న కొడుకు నరేశ్ వయసు ఒక నెల. ఆయనకు బెయిలు తీసుకు రావడానికి చాలా కష్టపడ్డాను. దానికి అవసరమైన కాయితాల కొరకు లాయర్ దగ్గరికి పోవలసి వచ్చినప్పుడు... నెల బాలింతగా నెల పిల గాడు నరేశ్‌ను చంకలో వేసుకొని, సరిగ్గా నడవడం కూడా రాని మూడో కొడుకు కిరణ్‌ను ఒక చేత్తో పట్టుకొని తిరిగేదాన్ని. అట్లా జైలు నుంచి బైటికి వచ్చిన తర్వాత కూడా ఎన్నో ఇబ్బందులెదురైనాయి.

సార్ ఇంటికి వచ్చాక ఏం జరిగింది?

జ. మా సారును తిరిగి ఉద్యోగంలో తీసుకోలేదు. సస్పెండు చేసిన్రు. రూల్ ప్రకారం సగం జీతం ఇవ్వాలన్నారు. కాని అది కూడా ఇవ్వలేదు. ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి మాకు రేషన్ కార్డు కూడ లేకుండె. అపుడు మా తల్లి గారి బలంతోటి నేను మా పిల్లలు బతికినం. మూడవ కొడుకు కిరణ్ గవర్నమెంట్ స్కూలుకు పోను, నేను బీడీలకు దారం కడతా, ఇంట్ల పనులన్నీ చేస్తా, నాకు ప్రైవేట్ స్కూల్లో ఫీజు కట్టు అని ఏడ్చి ఏడ్చి జ్వరంవచ్చి పడుకున్నాడు. ఆ సమయంలో నిజాం వెంకటేశం అన్నయ్య, అలిశెట్టి ప్రభాకర్ పలకరించడానికి ఇంటికి వచ్చిన్రు. నిజాం వెంకటేశ్ శారదా విద్యాలయం ప్రైవేట్ స్కూల్‌లో జెయిన్ చేసిండు. స్కూల్ ఫీస్ కట్టి పుస్తకాలు కొని ఇచ్చిండు.

వరంగల్ నుంచి బాల్యమిత్రుడు మంచాల గంగాధర్ ఒకటి రెండు సార్లు వచ్చి కలిసిండు. ఎప్పుడూ పోలీసుల నిఘా ఉంటుండే. అందువల్ల ఎక్కువమంది రాకపోదురు.

మిషన్ కాంపౌండ్‌లోని మా కొత్త ఇంట్లో కిరాయికి ఉన్నవారిని బెదిరించి వెళ్లగొట్టిండ్రు. మమ్ములను ఈ ఇంట్లో ఉండవద్దు అని బెదిరించారు. దానితోటి నేను మా పాతింటికి అత్తమ్మదగ్గరికి పిల్లలను తీసుకొని పోయిన.

నక్సలైట్ ఉద్యమం పైన మీకు అవగాహన ఉందా?

జ. కొంతవరకు ఉంది. అప్పటికే మా చిన్నబాపు అల్లుడు కల్లూరి నారాయణ పార్టీలో పని చేస్తుండే. కొంచం అవగాహన ఉంది.

సారు ఎన్నేళ్ల లోపల (అండర్‌గ్రౌండ్) ఉన్నారు? అప్పుడు మీరు ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులు ఏమిటి?

జ. 1984-90 వరకు ఆరేళ్లు లోపల ఉన్నారు.

అప్పుడు మీ జీవితం ఎలా గడిచింది?

జ. నేను నలుగురు పిల్లలతో మా పాత ఇంటిలో రెండు చిన్న గదుల్లో సర్దుకొని ఉన్నాము. నేను బీడీలు చేసేదాన్ని.

అది చిన్న పెంకుటిల్లు. బాత్రూం కూడా లేకుండే అవతలికే పోతుంటిమి. ఆ రోజులలో వెయ్యి బీడీలు చేస్తే 15 రూపాయలు ఇచ్చేవాళ్ళు. రోజుకు వెయ్యి బీడీలు చేసేదాన్ని. ఆ మొత్తం పైసలు 15 రోజులకు ఒకసారి ఇచ్చేవాళ్ళు. బీడీ కార్మికులు సమ్మె చేసినప్పుడు పని ఉండేది కాదు. ఆ సమయంలో నా తోడబుట్టినోళ్ళు ఏ్యాయం చేసిండ్రు. ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు చీరలు రేషన్ కార్డు మీద ఇచ్చేవారు. ఒక చీర కట్టుకుంటే ఇంకో చీర పరుచుకుని పండుకునేదాన్ని.

ఆ పరుచుకున్న చీరనే స్నానం చేసి కట్టుకునేదాన్ని. పిల్లలకు ప్యాంట్లు కుట్టియ్యలేకపోయిన. నిక్కర్లే వేసుకొన్నరు.

తిండికి బాగా కష్టమయ్యేది. అన్నం ఉంటే కూర ఉండేది కాదు, కూర ఉంటే అన్నం ఉండేది కాదు. ఒక్కొక్కసారి ఉన్న అన్నం పిల్లలకు పెట్టి నేను నీళ్ళు తాగి పండుకు నేదాన్ని. నేను బొట్టు, పూలు పెట్టుకుంటే... "మొగడు ఎప్పుడో చచ్చి పోయి ఉంటడు'' అని నాకు విన్పించేటట్లు అమ్మలక్కలు మాట్లాడుకునేటోళ్ళు. ఆ మాటలు నన్ను మరింత కుంగదీస్తుండే.

ఊరిలో ఉన్న మా పెద్దన్న జగతన్న అన్నింటికి సాయపడుతుండే. మా పెద్ద వదిన ప్రతి పండుగకు నన్ను, పిల్లలను భోజనానికి పిలుస్తుండే. మా చెల్లె సరోజ రేషన్‌బియ్యం పంపిస్తుండే. మా నాన్న కొన్ని పంట బియ్యం తెస్తుండే. ఎంబిబిఎస్ చేసి కొడిమ్యాలలో ప్రాక్టీస్ చేస్తున్న శంకరన్న అరుణ వదినెల దగ్గరికి పోయి పాణి అప్పుడప్పుడు రేషన్ బియ్యం తెస్తుండె.

కలెక్టరు, ఎస్‌పి వచ్చి స్వాగతం చెపుతూ చప్పుడుతో గుడి లోపలికి తీసుక పోయినరు. ఐదు మంది వేద పండితులు దగ్గర ఉండి పూజ చేయించిన్రు. అది ఎంత పెద్ద పోస్టు అని అపుడు తెల్సింది. ఒకప్పుడు కన్పిస్తే కాల్చి వేత ఉత్తర్వులు కూడ ఉండే. ఆ పోలీసులే ఇప్పుడు సెక్యూరిటీగ వచ్చిరి. నాకంతా అయోమయంగా, ఆశ్చర్యంగా, ఆనందంగా అనిపించింది.

శంకరన్న ఎస్సై, సిఐలతో చెప్పి మా చెల్లెను ఏమనకున్ని అని చెప్తుండె.

నేను బీడీలమీదనే ఆధారపడి బతుకుతున్నా అని బీడీ కంపెనీలో నాకు ఎక్కువ బీడీలకు తంబాకు ఆకు ఇస్తుండె. మా మేనమామ కస్తూరి రాజ నర్సయ్య, కస్తూరి వెంకటమ్మ అత్తమ్మలు వాళ్ళ బట్టల షాపులో నుంచి కొన్ని చీరలు కట్టుకొమ్మని ఇచ్చింది.

మా కొత్తింటికాడ పోలీసులు వచ్చి బెదిరించినప్పుడల్లా వనమాల సహదేవ్ బావ, భాగ్యక్క నాకు సపోర్ట్‌గా వాళ్ళతోటి మాట్లాడి పంపించేది. మా పాతింటికాడ మా పక్కింట్లో కిరాయకున్న నర్సయ్య వార్డెన్ సార్ వాళ్ళు మార్కెట్‌కు పోయినప్పుడు కూరగాయలు కొని తెచ్చి ఇచ్చేది. సాయక్క అప్పుడప్పుడు వండిన కూరలు తెచ్చి ఇస్తుండె. పోచయ్య వార్డెన్ సార్ పిల్లలకు నోట్‌బుక్కులు, పుస్తకాలు తెచ్చి ఇస్తుండే.

పెద్దోడు పాణికి ఏడోతరగతిలో మెరిట్ స్కాలర్‌షిప్ వచ్చింది. ఎనిమిదో తరగతి నుంచి 10వ తరగతి దాకా ఇట్టె ప్రభాకర్‌గారి విద్యానికేతన్ స్కూల్‌లో ఫీజు తీసుకోకుండా చదివించిండు. ఆ తరువాత ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు గవర్నమెంటు కాలేజీలో చదువుతున్నప్పుడు పాణి ట్యూషన్‌కు పోతుండే. ట్యూషన్ ఫీజు మా నాన్న కట్టిండు. ఇంట్లో గడియారం లేదు. పొద్దున ఐదింటికే ట్యూషన్, ఓ రాత్రి నిదురలేసి గడియారం చౌరస్తాకు పోయి చూసేసరికి ఏ నాలుగో అయితుండే. చలిలో వణుకుంటూ ఐదు దాకా అక్కడే ఉండి ట్యూషన్‌కు పోయి వస్తుండే. అట్లా ఇంటర్మీడియట్ ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయ్యిండు. పాణిని ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఉన్నప్పుడు కాలేజీ తరఫున ఎక్స్‌కర్షన్‌కు పోయినపుడు మా జగతన్న పైసలు కట్టి పంపించిండు.

మీకు జీవితంలో చాలా కష్టమనిపించిన సంఘటనలు చెప్పండి.

జ. ఒకసారి నేను నెల బాలింతగా ఉన్నప్పుడు మిషన్ కంపౌండ్‌లోని మా కొత్తింట్లో నిచ్చెనెక్కి సజ్జమీద సర్దుతున్న. అప్పుడు షాబాద్ బండమీద నిచ్చెన జారి కింద పడ్డ. పొద్దుగాల పదిగంటలకు కింద పడితే సాయంత్రం ఆరుగంటలకు నన్ను నాయుడు దవాఖాన్ల చేరిపిచ్చిన్రు. అప్పటి దాకా ఇంట్లోనే వైద్యం చేసిన్రు. అపుడు రెండు కాళ్ళకు సిమెంటు పట్టీలు కట్టిండు డాక్టరు. గట్ల రెండు నెలలు మంచం మీదనే ఉన్న. దానికి తోడు చిన్నపిల్లలు. వాళ్ళను సముదాయించుడు చాలా కష్టమయ్యేది.

మా పాత గూన పెంకుటింట్లో ఎలుకలు చాలా ఉండేవి. అటక మీద ఉన్న సామాన్లు పాడు చేసేటివి. వాటి కోసం పాములు వచ్చేవి. పైన వాసాలు, దూలాల మీద పాకుతూ కనిపించేవి. పగలు కనిపిస్తే ఆ రాత్రి పక్కింట్లో కస్తూరి శ్రీను వాళ్ళ ఇంట్లో పిల్లలను తీసుకొనిపోయి పడుకునేదాన్ని. కానీ ఒకరోజు మధ్య రాత్రి పిల్లలు పండుకున్నాక పాము కనిపించింది. ఆ అర్ధరాత్రి పిల్లలను తీసుకొని బయటకు పోలేక మెలకువతో ఉండేదాన్ని. అది యాదికస్తే ఇప్పటికీ పెయ్యంతా జలదరిస్తది. నేనొక్కదాన్ని బీడీలు చేస్తుంటి. అప్పుడప్పుడు ఏడుస్తుంటే నీలక్క నా దగ్గరికి వచ్చి బీడీలు చేస్తుండే. నన్ను వాళ్లింటికి తీసుకుపోతుండే.

మా పాత ఇంటికాడ ఉన్నప్పుడు వానకాలం. మా ఇంటిపక్కన సరస్వతీ శిశుమందిర్ స్కూల్ ఉంటుంది. వాళ్లు మా జాగ హద్దుతో కొత్తబిల్డింగ్‌కు పిల్లర్ల కోసం రెండు గజాల లోతు గుంతలు తవ్విన్రు. వాన, వరద నీళ్లకు అవన్నీ నిండి మా ఇంటిముంగట మోరెడెత్తు వరద పారుతున్నది.

మా పాణి, పాణి దోస్త్ మా పక్కింటి కస్తూరి శీను కలిసి నీళ్లలో ఆడుకోవడానికి పోయిన్రు. వాళ్ళ వెనక రెండో కొడుకు శ్రీకాంత్ ఉరుక్కుంట పోయి ఆ గుంటల పడ్డడు. అయ్యో అయ్యో అని పాణి తమ్ముణ్ణి తియ్య బోయి వాడు కూడా ఆ గుంటలో జారిపడ్డడు. ఆ సమయంలో కస్తూరి శ్రీను ధైర్యం చేసిండు. ఒక్కొక్కరిని మీదికి చేయిపట్టి ఇవతలికి గుంజిండు. లేకపోతే వాళ్లిద్దరు అందులోనే మునుగుదురు. మాకు ఎక్కడ పోయిన్రో తెలవకపోవు. శ్రీను ధైర్యం చేసి వాళ్ళను కాపాడి తీసుకచ్చి నాకప్పజెప్పిండు. ఒంటి నిండ బురదతోని, భయంతోని నా బిడ్డలను చూసి నా గుండె ఆగినంత పనైంది. (శ్యామలగారు చాలా ఉద్వేగభరితులయ్యారు)

మీ అత్తా కోడళ్ళ అనుబంధం గురించి చెప్పండి.

జ. మా అత్తమ్మ చాలా మంచిది. "నువ్వూ మొగడు లేక, బీడీలు చుట్టి పిల్లల్ని పెంచినవు. నేనూ మొగడు లేక బీడీలు చుట్టి పిల్లల్ని పెంచుతున్న. మన బతుకులింతే..." అని నేను బాధ పడుకుంట అత్తమ్మతోటి అరుస్తుంటి. దానికి ఆమె "అట్లనకే శ్యామలా! నా మొగడు చచ్చిపోతే నేను పిల్లల్ని పెంచిన. కానీ నా కొడుకు (నీ మొగడు) వత్తడే" అని నన్ను సముదాయించేది. కానీ నాకు మాత్రం ఆయన వస్తడనే ఆశ లేకుండే.... ఎక్కడ ఎన్ కౌంటర్ వార్త విన్నా మస్తు భయమయ్యేది.

'నువ్వూ మొగడు లేక, బీడీలు చుట్టి పిల్లల్ని పెంచినవు. నేనూ మొగడు లేక బీడీలు చుట్టి పిల్లల్ని పెంచుతున్న. మన బతుకులింతే..." అని నేను బాధ పడుకుంట అత్తమ్మతోటి అరుస్తుంటి. దానికి ఆమె "అట్లనకే శ్యామలా! నా మొగడు చచ్చిపోతే నేను పిల్లల్ని పెంచిన. కానీ నా కొడుకు (నీ మొగడు) వత్తడే" అని నన్ను సముదాయించేది. కానీ నాకు మాత్రం ఆయన వస్తడనే ఆశ లేకుండే.... ఎక్కడ ఎన్ కౌంటర్ వార్త విన్నా మస్తు భయమయ్యేది.

బి.ఎస్.రాములు గారు తిరిగి వచ్చినప్పటి మీ ఫీలింగ్స్ చెప్పండి.

జ. పెద్దోడు పాణికి అప్పుడే ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయినయి. ఎండకాలం. రాత్రి దబ దబా తలుపులు కొట్టిండ్రు. తలుపు తీసి చూద్దును కదా... ఎదురుంగ పెద్ద గడ్డంతో మా సారు, ఆ ఎనక గద్దరు, మాభూమి సంధ్య, వరవరరావు, దేవులపల్లి అమర్ మరికొందరున్నరు. నాకు నోట్ల నుంచి మాట రాలేదు. వస్తడనే ఆశ లేదు కదా... పిల్లలను, నన్ను చూపించి తీస్కపోనికి వచ్చినరు అనుకున్న. "ఏమ్మా! ఉంచి పొమ్మంటవా? తీసుకపొమ్మంటవా?" అని నన్ను అడిగిన్రు. "ఉంచితే మరి క్షేమంగా ఉంటడ" అని అడిగినరు, మా పెద్దన్న జగతన్నను పిలిపించిన.

మీ బావను "ఉంచుమంటవ, తీసుకుపొమ్మంటవ. ఉంచితే మరి క్షేమంగా ఉంటడ అడిగిన్రు. మా పెద్దన్న "బావను బాగా చూసుకుంటమని" చెప్పిండు. అట్లా ఇంట్లో అప్పగించి వాళ్ళు వెళ్ళిపోయారు.

తెల్లారి మా పెద్దన్న ఇంకొంత మందిని తీసుకొని ఎస్‌పి ఆఫీసుకు పోయిండు. తరువాత మా సారు యూనియన్ వాళ్ళతో పోయి కలెక్టర్‌ను కలిసిండు. వారం రోజులలో ఉద్యోగంలో జెయిన్ అయిండు.

మీ పిల్లల గురించి చెప్పండి.

జ. నాకు నలుగురు కొడుకులు. వరుసగా మూడేళ్ళ ఎడమతో 74, 77, 80,83 లలో పుట్టారు. పాణిగ్రాహి, శ్రీకాంత్, కిరణ్, నరేశ్ వాళ్ళ పేర్లు. అందరు పెద్ద చదువులు చదువుకున్నరు.

మీ పిల్లలందరూ ఇంజనీ రింగ్ చదివారు కదా...అందులో మీ కృషి గురించి చెప్పండి.

పెద్దకొడుకు పాణిగ్రాహి బి.టెక్, ఎం.టెక్ చదివి, ఒక ఏడాది బెంగుళూర్‌లో ఉద్యోగం చేసిండు. తరువాత 1998లో కంపెనీ వాళ్ళు అమెరికాలో చికాగోకు పంపిన్రు. ఇప్పుడు చికాగోకు మూడు గంటల దూరంలో ఉన్న ఇండియానా పొలిస్‌లో ఇల్లు కట్టుకుని ఉంటున్నరు. వాళ్లకు ఇద్దరు కొడుకులు. పెద్ద మనవడు అమెరికాలోనే డిగ్రి చదువుతున్నడు. చిన్నోడు టెన్త్.

రెండవ కొడుకు శ్రీకాంత్ ఎంసిఏ చదివి అమెరికాలో చికాగోలో సొంత ఇంట్లో ఉంటున్నడు. వాళ్లకు కూడా ఇద్దరు కొడుకులు. పెద్దవాడు టెన్త్, చిన్నోడు సెవెంత్.

మూడవ కొడుకు కిరణ్ బిటెక్ చేసి ఇప్పుడు ఆస్ట్రేలియాలో సిడ్నీలో ఉంటున్నడు. వాళ్లకు ఒక పాప. నాల్గవ తరగతి.

చిన్నోడు నరేశ్ బిటెక్ చేసిండు. హైదరాబాద్‌లో ఉద్యోగంచేసి నాలుగేండ్లకింద ఐర్లాండ్ పోయిండు. వాళ్లకు ఒక కొడుకు ఒక బిడ్డ. కొడుకు నైన్త్, బిడ్డ సెకండ్‌క్లాస్.

పిల్లల చదువులకొరకు నేను 2001లో హైదరాబాదుకు వచ్చిన. నాకు ఐదుగురు మనుమలు, ఇద్దరు మనమరాండ్లు. ఎన్ని కష్టాలు పడ్డా మా నల్గురు పిల్లలను ఇంజనీరింగు చదివించిన. రాత్రి నిదురపోకుండ వాళ్లతోపాటు కూసుండి చదివించిన. చిన్నప్పటి నుండి నాకు చదవంటే చాలా ఇష్టం. అందుకని పిల్లలను కష్టపడి చదివించిన. వాళ్ల నాన్నకు ఆయన మీటింగ్‌లు, ఆయన ఉద్యోగం, ఆయన ఉద్యోగ సంఘాలు, రచయితల సంఘాలు అంటూ అప్పటి నుంచి ఇప్పటిదాకా తిరుగుతూనే ఉన్నారు. రాస్తూనే ఉన్నారు. పుస్తకాలు వేస్తూనే ఉన్నారు. ఆయన లోకం ఆయనది. పిల్లలను అన్నీ నేనై సాదిన. చదివిచ్చిన.

2000వ సంవత్సరంలో మా పెద్ద కొడుకు పాణిగ్రాహి, సులేఖల పెండ్లి హనుమకొండలో జరిగింది. అది స్టేజి మ్యారేజి. కాళోజి, డా॥కొత్తపల్లి జయశంకర్, అనిశెట్టి రజిత ఈ స్టేజి మ్యారేజిని జరిపిన్రు.

మీరు మొదటిసారి అమెరికా ఎప్పుడు వెళ్ళారు? ఆ అనుభవం గురించి చెప్పండి.

జ. మొదటిసారి 2005లో నేనొక్కదాన్నే అమెరికాకు పోయిన. నరేశ్ ఫ్రెండ్ వెంట ఉండే. నేను విమానం ఎక్కుతానని ఎన్నడూ కలగనలేదు.

చిన్నప్పుడు తడకలు అడ్డం కట్టుకొని స్నానం చేసిన రోజులల్ల నుండి అమెరికాలో పెద్ద పెద్ద బాత్రూములల్ల, టబ్బులల్ల స్నానం చేసిన. ఐదుసార్లు అమెరికాకు పోయిన. ఒకసారి మూడవ కొడుకు కిరణ్ దగ్గరికి ఆస్ట్రేలియాకు పోయిన. మా చుట్టాలల్ల మొట్టమొదట పాణి అమెరికా పోయిండు. ఆ తరువాత నేనే అమెరికా పోయిన. అప్పుడు మా చుట్టాలందరు ఈ విషయం గొప్పగ చెప్పుకున్నరు.

ఎండకాలం. రాత్రి దబ దబా తలుపులు కొట్టిండ్రు. తలుపు తీసి చూద్దును కదా... ఎదురుంగ పెద్ద గడ్డంతో మా సారు, ఆ ఎనక గద్దరు, మాభూమి సంధ్య, వరవరరావు, దేవులపల్లి అమర్ మరికొందరున్నరు. నాకు నోట్ల నుంచి మాట రాలేదు. వస్తడనే ఆశ లేదు కదా... పిల్లలను, నన్ను చూపించి తీస్కపోనికి వచ్చినరు అనుకున్న. "ఏమ్మా! ఉంచి పొమ్మం టవా? తీసుకపొమ్మంటవా?" అని నన్ను అడిగిన్రు.

నేను పల్లెలో పుట్టి, పల్లెలో పెరిగిన. జగిత్యాల అత్తగారింటికి వచ్చిన. నాకు చిన్నప్పుడు హైదరాబాద్ కూడా తెలవదు. అటువంటిదాన్ని అమెరికాలో ఎన్నో రాష్ట్రాలు తిరిగిన. ఆస్ట్రేలియాలో ఎన్నో సిటీలు, రాష్ట్రాలు, ప్రదేశాలు చూసిన. మా సారు మీటింగ్‌లకు రమ్మంటడు. పిల్లల చదువులుంటాయి కాబట్టి నేను పోకపోతుంటిని. ఇటీవల మొదటిసారి కీసర కథల శిక్షణ తరగతులకు వచ్చిన. నాకెంతో సంతోషమేసింది. మీరందరు కలిసిన్రు. ఆ రెండు రోజులు బాగా ఎంజాయ్ చేసిన.

బి.ఎన్. రాములుగారికి తెలంగాణా బి.సి. కమిషన్ చైర్మన్ పదవి వచ్చినప్పుడు మీరు ఎలా ఫీలయ్యారు?

జ. అది వస్తది అనుకోలేదు. అది అంత పెద్ద పోస్ట్ అని కూడా నాకు తెల్వదు. కానీ అది వచ్చినాక మేము యాదగిరి గుట్ట దర్శనానికి పోయినం. అప్పుడు కలెక్టరు, ఎస్‌పి వచ్చి స్వాగతం చెపుతూ చప్పుడుతో గుడి లోపలికి తీసుక పోయినరు. ఐదు మంది వేద పండితులు దగ్గర ఉండి పూజ చేయించిన్రు. అది ఎంత పెద్ద పోస్టు అని అపుడు తెల్సింది. ఒకప్పుడు కన్పిస్తే కాల్చి వేత ఉత్తర్వులు కూడ ఉండే. ఆ పోలీసులే ఇప్పుడు సెక్యూరిటీగ వచ్చిరి. నాకంతా అయోమయంగా, ఆశ్చర్యంగా, ఆనందంగా అనిపించింది.

గొప్ప రచయిత సహచరిగా మీ ఆలోచనలు చెప్పండి.

జ. అది నా అదృష్టం. కాళోజి, దాశరథి, సి. నారాయణ రెడ్డి లాంటి పెద్ద పెద్ద కవులను పిలిచి మా సారు మీటింగ్‌లు పెడుతుండే. దానివల్ల నేనే కాదు, మా వాళ్ళు అందరూ వాళ్ళను చూసే అవకాశం దొరికింది. నేను ఇట్ల మీకు ఇంటర్వ్యూ ఇస్తున్నంటే అందువల్లనే.

భరించలేని కష్టాలు, అనం దాలు మీ జీవన గమనంలో చూసారు కదా... మీకేమనిపిస్తుంది?

జ. నేను దేవుళ్లను నమ్ముత. కష్టాలల్ల ఉన్నప్పుడు నేను చాలా వారాలు సంతోషి మాత పూజ చేసిన. అప్పుడు మా సారు క్షేమంగా ఇంటికొస్తే చాలని కోరుకున్న. అంతే... కానీ ఆ అమ్మ నేను అడిగిన దానికంటే చాలా ఎక్కువ నాకిచ్చింది. జీవితంల ఎప్పుడు ఏమైతదో తెల్వదు. అందరు మంచిగుండాల. మనం మంచిగుండాల.

ఇంకా జీవితంలో మీరేం కోరుకుంటున్నారు?

జ. నాకిప్పుడు ఏ కోరికలూ లేవు. ఎన్నో కష

కోటి వసంతాలతో

పరవశించే మనసుకి
వృత్తిలోనే అదృష్టం అందలం
వలయాలెన్నో దాటుకొని
వ్యవస్థ మేలుకోరుకొని
జాములోనే జాగరూకత
పనికై ఆతురత బి
రమ్మని ఎవరు పిల్చినా
ఆలకించడానికి రెండు చెవులు
ఆదుకోవడానికి రెండు చేతులు సిద్ధం
ఒక్కొక్కరు ఒక్కొక్క విధం
జీవన మనుగడ యుద్ధం
మలినాల్ని పారద్రోలే మహత్తర కార్యాలకి చెమట
ఇంధనం బంధనం
నిజానికి వెన్ను తట్టేవాళ్లు లేకున్నా
ధైర్యం చెప్పేవాళ్లు మౌనం వహించినా చేటంటూ
కూర్కోక లోటంటూ ముడ్చుకోక బి
పనిలో సేవానిరతి
పనిలో సమాజభక్తి
చిన్న పనులే కావచ్చు
సూక్ష్మాతి సూక్ష్మ పనులే కావచ్చు బి
అల్ప ఆలోచనలు కావు
భిన్నమైన జాతులు
తెగలు సంస్కృతులు వృత్తినే నమ్ముకొని బి
నాయకులారా
కొంచెం చేతివృత్తుల చెట్లకు నీళ్ళోయండి
ఊరందరినీ ఉత్తేజ పరుస్తాం
కోటి వసంతాలతో జీవిస్తాం

-కోటం చంద్రశేఖర్
9492043348

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1414వ రోజు 'సాంగత్యం' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'సాంగత్యం' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం. -సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సవ మూహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 9441046839

చెలిమి చిరునామా

పారేది నీరైనా
అడుసు కలిస్తే కాళ్లు కడగలేం
పాడేది పాటైనా
శృతి అతియైతే వినలేం
గాలి
వేణువుతో కూడితేనే గాంధర్వం
చక్కని సజ్జన సాంగత్యమే
కుచేలకృష్ణులురు
ఆబాలగోపాలాన్ని
అలరించి పాలించింది.
ఉక్కు విలువైనదైనా
గాలి నీరూ తోడైతే
రూపం పనితనంలో మార్పు
కనబడని ఖలులు
నెలువైన ఇల ఇది
నీటి రేవుల్లో
దాక్కున్న మొసల్లుంటై
అవసరాల పెనంపై
కాల్చుకుని తినే రాకాసులుంటారు
తస్మాత్ జాగ్రత్త జాగరత!
మేలిమి చెలిమి లోనే
నిజమైన బతుకు చిరునామా
నీటిని వడబోసినట్లు
గుణం కనబడదు
నమ్మకం ఇచ్చి చూడు
ద్రోహో ద్రోణుడో
దౌత్యుడో హితుడో తెలిసేది.
పైపై మెరుగుల మాటలలో
కనబడని ఊబి
ఉంటుందేమో జాగ్రత్త
గింజో తాలో
అసలో నకిలో
తూర్పారపట్టు
మనసుతో తులాభారం వెయ్యి
నూరు వరహాల
పూలతో అభయమివ్వు
నూరేళ్ల బంధంలో
మూడు తరాలకు
న్యాయమైన నమ్మకమివ్వు.
- ఏడెల్లి రాములు

స్నేహం

మనిషి సంఘజీవి
నలుగురితో కలవాలి
కలిసి జీవించాలి
సాంగత్యం చెయ్యాలి
సన్నిహితంగా మెలగాలి.
సాంగత్యప్రభావమే
మనిషిప్రవర్తన
సజ్జనులతో కూడితే
సగౌరవం
దుర్జన సాంగత్యం తో
దురాలోచనలు
దుష్ప్రవర్తన
దుర్యోధనుడి జీవితమే
చక్కటి ఉదాహరణ.
సజ్జన సాంగత్యం చెయ్యాలి
దుర్జన సాంగత్యం విడవాలి
విదురనీతి అక్షర సత్యం
ప్రవర్తన తోనే
తిరస్కార పురస్కారాలు
సజ్జన సాంగత్యం
విజయానికి బాట వేస్తె
దుర్జన సాంగత్యం
పతనానికి దారి
మన దారి ఎటో
మన చేతుల్లోనే.
-మోటూరి శాంతకుమారి

విచక్షణ

మంచివారి సాంగత్యంలో
పరిమళిస్తుంది మనసు
చెడుతో సహవాసం
తెస్తుంది చేటు
మంచిచెడుల
విషయ విశ్లేషణ కావాలి
రాయంచలా
పాలు నీరు వేరుచేయాలి
పంకంలోనుండి పంకజం
మనిషికి వివేచన
తైలలేపనం కావాలి
చెడు సాంగత్యంలో నుండి
జారిపోవాలి
మంచి సాంగత్యంలో
మానవత్వం వికసించాలి
మనిషి మహోన్నత ఎదుగుదల
సజ్జనుల సాంగత్యపు చెంత
దుర్జనుల చెంత
దుర్లభం జీవితం
జీవితగమనం
వాహినిలా సాగాలి
వంపుసొంపులెన్నో
సొగసు సోయగాలెన్నో
మంచి చెడుల
తటాన్ని స్పృశిస్తూ
కొన్నిసార్లు
చెడు ఛాయాఛత్రపు నీడలో
మరికొన్నిసార్లు
మంచితో మహిమాన్వితమై.
-లక్ష్మారెడ్డి పసుల

వికాసం

సాంగత్యం బాగుంటేనే
అనుబంధాలు వికసిస్తాయి
తల్లిదండ్రులతో సాంగత్యం చేస్తే
అనురాగం ఆప్యాయత
తోబుట్టువులతో సాంగత్యం చేస్తే
బంధం బలోపేతం
స్నేహితులతో సాంగత్యం
స్నేహబంధం దృఢం
గ్రంథాలయంతో సాంగత్యం.
విషయావగాహన మార్గం
పుస్తకాలతో సాంగత్యం
జ్ఞాన వృద్ధికి దారి
సంగీతంతో సాంగత్యం
ఆహ్లాదకరం
పక్షులతో సాంగత్యం
వినోదాతిశయం
జంతువులతో సాంగత్యం
ప్రయోజనకరం
కుక్కతో సాంగత్యం
విశ్వాసవృద్ధి
ఇంటికి రక్షణ
సహోద్యోగులతో సాంగత్యం
సహాయ ప్రాప్తి
శత్రుత్వం మంచిది కాదు
అందరితో సాంగత్యమే మంచిది.
-డా.షహనాజ్ బతుల్

అత్యద్భుత సందేశం

సత్సంగత్వే నిస్సంగత్వం
నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చలతత్వం
నిశ్చలతత్వే జీవన్ముక్తి !.
శంకరాచార్య విరచిత
సజ్జన సాంగత్యం రూపం
అమూల్యం అద్భుతం
ఆత్మసాక్షాత్కారం !.
నిజ జీవిత సాంగత్యం
నిర్మల సౌగంధిక
స్నే హ అమృత తత్వం
అపూర్వం
ఆనందదాయకం
యోగం!.
సామాన్య జనుల నోట
ఆరు నెలల సంపర్కం
వారు వీరవుతారనే
నానుడి రూపం !.
యథా బుద్ధి, తథా ఆలోచన
యథా నుదుట లిఖితం
తథా జీవిత గమనం
సత్యం
మంచి సాంగత్యం మనుగడకు.
మాణిక్యం
మహితత్వం
మానవీయం
మంజులం
దుర్జన సాంగత్యం
దుర్మార్గం
దుర్బలత్వం
నిష్కృతి హీన ఫలం.
సజ్జన సాంగత్యం సకల
అదృష్టాల మేలు కలయిక
కైవల్య సుఖదాయకం
ఆనంద అమృతాల యోగం
జీవన్ముక్తి ప్రసాదించు
దివ్య సుగంధ విలేపనం
కైవల్య సుఖ కాంక్షల తీర్చు
అత్యద్భుత సందేశం !.
- కె.కె.తాయారు

జీవన మూలాధారం

ఉనికికి ఉన్నతికి
పనికి ఫలితానికి
ప్రకృతి
పంచభూతాల తాకిడికి
సాంగత్యమే మూల కారణం
కాలమే
తమతమ కర్మానుసారం
ఆయా వస్తు వ్యవస్థలకు
కలిగిస్తుంది సాంగత్యం
సత్ క్రియలను సాగించేందుకు
ఉన్నత విచారాలకు మిత్రత్వం
ఉత్తమ ప్రమాణాలకు ధర్మం
వివేక సంస్కారాలకు సహనం
సాంసారిక సుఖాలకు
అనురాగం
సత్ఫలితాలిచ్చేది సాంగత్యం.
పూలు ఫలాలిచ్చే
ఆ వనాలకు సంభవమా?
నేలతల్లి సాంగత్యమే లేకుంటే
జ్ఞాన విజ్ఞానాలు
సత్ క్రియలు ప్రదర్శించడం
సంభవమా?
కార్మిక శ్రామిక
సాంగత్యమే లేకుంటే.
-రాజప్ప

సహవాసం

రక్తసంబంధంతో పనిలేని
స్వార్థానికి చోటివ్వని
సహచర్యం జీవితంలో
ఎవరికి వారు
అనుభవంతో నేర్వకుంటే
బతుకు గతుకుల బాట
అగ్నికాహుతయ్యే పూలతోట.
గొడ్డలికి కర్ర పెడితే నరుకు
పారకి పెడితే చదును చేయు
పాలలో చక్కెర తీపితో ఆనందం
ఉప్పు వేస్తే విరిగి వేదన.
నీరు
నిప్పులో పడితే చల్లారు
మృత్యువు చిప్పలో
మురిపించు ముత్యాలు.
రామసుగ్రీవ మైత్రితో
రావణవధ
మాటవినని రావణుడి వలన
మారీచుని వ్యధ వధ
కృష్ణ కుచేలసాంగత్యం
అంతస్థులెరుగని స్నేహం
కృష్ణార్జునుల సహవాసం
ధర్మ సంస్థాపనకు నాంది
ఎన్ని మంచిగుణాలున్నా
చెడ్డవాడి సాంగత్యంతో పతనం
కర్ణుడందుకే
దుష్టచతుష్టయంలో
ఒకడుగా అపఖ్యాతి.
ఈసప్స్ ఫేబుల్స్
పంచతంత్రకథలు మాయం
అందుకే భ్రష్టుపడుతున్న జనం
గంధపుచెక్కను పొయ్యిలో పెట్టే
విషపుపాముల చేతబట్టే కాలం.
సరైన అదుపు అజమాయిషీ లేక
దుర్గన సాంగత్యంతో
మాదకద్రవ్యాలు
ఈసిగరెట్స్ తో యువత
చిట్టీలతో కాపీ కొట్టే యత్నంలో
పరీక్షలకు హాజరు
తలొంచుకు రాసే మిత్రుని
చేయు బేజారు.
తల్లిదండ్రుల నిఘా
బాల్యంనుంచీ
బడిలో
అధ్యాపకుల విహంగవీక్షణం ఉంటే
అభ్యున్నతి
ఖండించాలి
చెడుసావాసం సత్వరం
లేకుంటే
చేతులుకాలాక
ఆకులు పట్టు చందం.
తోచిన భావాన్ని చెప్పకుంటే
చర్చ జరగకుంటే
ఉండదు అభ్యున్నతి
చెడుకి దూరం
మంచితో మైత్రితో
సమాజంలో పురోగతి.
-ఎ.రాజ్యశ్రీ

చెలిమి

సాంగత్యమంటే చెలిమి
సజ్జన సాంగత్యం ఎంతో మేలు
సాధు పురుషులతో సాంగత్యం
జ్ఞాన భక్తి భావనలకు మార్గం
మంచి అమ్మాయితో స్నేహం
అబ్బాయి పెళ్ళి దాక తెస్తుంది
తలిదండ్రులతో పిల్లల నడవడి
ఆప్యాయతలు పెంచుతుంది
పుస్తకాలతో సాంగత్యం
నీతిని
ధైర్య సాహసాలను అందిస్తుంది
జంతువుతో సాంగత్యం ఇస్తుంది
ఎండావానలకు నిలబడే శక్తి
నోరు లేకున్నా
సైగతో చెప్పాలని
కుక్కయితే
తన యజమానిని
ఇంటిని కాపలాతో రక్షిస్తుంది
పక్షుల సాంగత్యంలో ఎంతో మేలు
కొక్కొరోకో అని కోడిపుంజు మన
అందరినీ మేల్కొలుపుతుంది
పిల్లి ఐతే ఎలుకలను పట్టి
రోగ భయం లేకుండా చేస్తుంది
భార్యా భర్తల బంధం ఇంటికి
సంతాన సుఖ సౌఖ్యాలిస్తుంది
గురువుతో శిష్యుని సన్నిహితం
విద్యా బుద్ధులు అందిస్తుంది
దుర్జన సాంగత్యం ఎపుడూ
ప్రాణం హాని కలిగిస్తుంది
తెలుసుకొని
తెలివిగా మసులుకో!!.
-కోలా సత్యనారాయణ

మనిషి నైజం

సాంగత్యమంటే సహవాసం
కలిసి ఉండటం
ఒకరితో
ఎక్కువ సమయం గడపడం
స్నేహ శృంగార
సంబంధాల కంటే
విస్తృత భావన
చాలాసార్లు మనం వింటాం
సజ్జన సాంగత్యం
దుష్ట సాంగత్యం అని
ఎవరితో సాంగత్యం చేస్తే
మనుషులు
వారిలా మారతారనే ఉద్దేశంతో
పెద్దవారు పిల్లలను
సజ్జన సాంగత్యం
ఎంచుకోమంటారు.
సజ్జన దుష్ట సాంగత్యాల
తేడా తెలియక
తాము
మూఢ విశ్వాసాలతో ఉండడమే గాక
పిల్లలనూ
అలానే ఉండమంటారు
గురువుల ద్వారానో
ఇతరుల ద్వారానో
విజ్ఞాన శాస్త్రంపై ఉత్సాహం చూపిస్తే
అవతలి వారిని
అల్లరి చేస్తారు
ఇతరులకు సహాయం చేస్తుంటే
అడ్డుపడతారు
ఏ విధంగానైనా
డబ్బు పోగేసుకోవడమే
జీవిత ధ్యేయంగా
ఉండాలని చెబుతారు.
ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరతారని
వారి వారి స్వభావాల ఆధారంగా
ఎవరితో సాంగత్యం చేయాలో
వారే నిర్ణయించుకుంటారు
మనుషుల స్వభావం
తల్లిదండ్రుల ద్వారా
స్నేహితుల ద్వారా
గురువుల ద్వారా
బంధువుల ద్వారా
చుట్టుపక్కల వారి ద్వారా
ప్రభావితం
మంచిదాన్ని ఎంచుకొని
మంచివారితో చేసే సాంగత్యం
మనిషికి విలువనిస్తుంది.
-నాగిరెడ్డి అరుణ జ్యోతి

సన్నిహితం

మానవ మనుగడకు
సాంగత్యం అవసరం
సన్నిహితనీ మాధుర్యం
సత్సానీగత్యం ఎల్లవేళలా
కోరేది మన అభివృద్ధి
ఆరసమయ మాధుర్యం
జీవితంలో
వెన్నెల వెలుగుల ప్రసార కారణం
ఆనంద లహరులలోతేలియాడగా
సాంగత్యమహిమ వృద్ధి
మనల్నిఒకరు ఇష్టపడినా
గౌరవించినా ప్రేమించినా
ద్వేషించినా
మన సాంగత్యం వల్లే
మన ఉనికి మన సాంగత్యంతో
ప్రకాశిస్తుంది సూర్యకిరణాల్లా
సాంగత్యం ఎదుటివారిని
సమ్మోహక పరచకపోయినా సరే
బాధ పెట్టేది కాకూడదు
సభ్య సమాజంలో సంచరిస్తున్నప్పుడు
సాంగత్యం సాహచర్యం
వన్నె తెచ్చేవిగా వుండాలి
ఎదుటివారి
మానసిక సంఘర్షణకు
కారణం కాకూడదు.
-ఆర్. రమాదేవి

సత్సాంగత్యం సత్ఫలితం

మానవుడు సంఘజీవి
గిరి గీసుకుని కూచోక
తోటి వారితో
ఏర్పరచుకుంటారు
సాంగత్యం!!.
సంగతులను
పంచుకోవడం
గతులను మార్చుకోవడం
అధోగతికి చేరక
చెడుదారిలో పోక
ఊతంతో అభివృద్ధిబాటలో
పయనానికి
సజ్జనులతో సాన్నిహిత్యం
అన్నింటా మేలు
కలుగదు చేటు!!.
మల్లె తీగ
కర్ర సాయంతో
పాకుతూ పోతుంది
నీటిలో చేపలు కిలకిల
ఒడ్డుకు వస్తే గిలగిల!!.
ప్రకృతిలో చెట్టు పుట్ట
మానవులు
ఒకరి మీద ఒకరు
నిత్యం ఆధార పడాల్సిందే జోడు తోడు
సాంగత్యం
ఏర్పరచుకోవాల్సిందే!!.
గుడిలో భజనలు
గొప్పవారి ప్రవచనాలు
పెద్దల అనుభవాలు
వారి సాంగత్యం
నడవడికలో మార్పుకు
మనలను మనం మలుచుకోటానికి
సత్సాంగత్యం శ్రేయోదాయకం
సర్వదా ఆమోదం ఆనందం!!.
హంస పాలు నీళ్ళు
వేరు చేసినట్లు
మనుషుల్లో మంచి వారిని
వేరు చేసి చూసి
సాంగత్యం నెరపాలి!!.
రక్త సంబంధం కానిది
సాంగత్యం
నెయ్యం కూరిమి ఏదైనా
సాంగత్యానికి వేసే రాచబాటలే!!.
కృష్ణ కుచేల సాంగత్యం
రామ సుగ్రీవ సాంగత్యం
లోకానికి ఆదర్శం!!.
-పరిమి వెంకట సత్యమూర్తి

ఏడ్పు అదృష్టం

అందరి ముందు బయటకే కాదు
కలలో ఏడ్డినా అసలు కన్నీళ్లే నిజంగా
వస్తాయి!
తెలివైనాక చెంపల పై చారికల జాడ
అద్దంలో అద్దకంలాగే!
అబద్ధంగా కన్నీళ్లు ఉండవు !!
దుఃఖించే చోట నువ్వు
ముఖం దాచుకున్నా -
కలలో నిన్ను దొరికించుకుని
కన్నీళ్లు నిన్ను నీళ్లు నీళ్లు చేస్తాయి
నువ్వు మనిషేవని గుర్తు చేస్తాయి
ఏడ్చిన వాడు సముద్రం -
కన్నీళ్లు ఉప్పు
సముద్రం ఉప్పు మరి !
నీకు తెలియదేమో
దేవతలు సైతం ఏడ్వడానికి
ఇష్టపడుతారు-
మానవ జన్మంటే దేవతలకూ
మక్కువ (కాయిష్)
నిజంగా ఏడ్చే మనం ఎంత
అదృష్టవంతులమో-
లేకుంటే మనం కఠినాతి కఠిన
పాషాణం అయిపోయే వాళ్లం!
ఏడ్పు మన అదృష్టం!!
- కందాళై రాఘవాచార్య
8790593638

కవనజ్వాలలు

కూలిన ఆశల సౌధాల కింద
నలిగిన
దేహశకలాలు
శిథిలాల మాటున మిన్నంటే ఆర్తనాదాలు
ఆలోచనల అమ్ములపొది నుండి
దూసుకెళ్లే శరపరంపరలు
అవగాహన లేని విమర్శలు
బాధ్యత లేని పరామర్శలు
అవిభక్త కవలలై ఆడే గారడి ఆటలు
ఆత్మాన్వేషణలో కంటి తెరలపై
కదలాడే నిజానిజాల కంపనలు
పరాభవాల పరమోత్కృష్ట సోపానాలపై
కదిలే అడుగులనిశ్శబ్ద ప్రకంపనలు
తప్పొప్పుల బేరీజులో తలకిందులయ్యే
అంతర్బహి శ్చేతనల సంధికాలపు
డోలనాలు
మది మరుభూమిలో దాగిన అనుభవాల
అగ్నిశిలలు కదం తొక్కిన
కాళికలై సాచే నాలుకలు
(అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని
పురస్కరించుకొని)
-పద్మశ్రీ చెన్నోజ్వల

జ్ఞానం !

నక్షత్రాలులేని
ఆకాశమెందుకు?
సూర్యచంద్రుల్లేని జగత్తెందుకు?.
అన్నం కన్నా అక్షరం ముఖ్యం
ఆచారవ్యవహారం కన్నా
వృత్తి ధర్మాగ్రహం ముఖ్యం
ప్రేమ కరుణ అనురాగం లేని
తెల్లకాగితం బతుకెందుకు ?
కష్టాల్లో ఆదుకునే
కనిపిస్తున్న మనుషులే
దేవతలు !
ఆపదల్లో ఉన్న అభాగ్యజీవుల్ని
గట్టెక్కించిన వాళ్ళే పూజనీయులు !.
సత్యాన్ని వీడి
ధర్మాన్ని వీడి
నువ్వేదైవాన్ని కొలిచినా
ఫలితం శూన్యం !
నీ స్వార్థం వల్లనే మోక్షాన్ని ఆశిస్తున్నావు !
నీ సంకుచిత భావమే వల్లనే స్వర్గాన్ని
కాంక్షిస్తున్నావు !
మంచిచేయనివాడు
మానవత్వంలేనివాడు
అసూయ ద్వేషమున్నవాడు
భక్తిమార్గమెంతపట్టినా
ముక్తిని పొందలేడు !
కామరూపమున్నవాడు
రామజపం చేస్తే లాభంలేదు !
అక్షరజ్ఞానం తెలియని వాడు
గురువును పూజించినా బుద్ధిరాదు !
గురువొక జ్ఞానం !
గురువొక ప్రపంచం !!
-కందుకూరి శ్రీరాములు
9440119245

నిర్వహణ -కందుకూరి శ్రీరాములు
-బెల్లంకొండ సంపత్ కుమార్

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం-కవివారం'లో కవులు పాల్గొని చదివిన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం.. -సంపాదకులు..

వసంత కేళి

హోలీ పండుగ
రంగులతో ఆడుకోవాలి..
తలా ఓ రంగు పట్టుకెళ్లారు..
ఓ రంగన్న అడగాలి..
అరే..! ఈ రాజకీయ పార్టీలోల్లు
ఉన్నరంగు పారబోసి,
మరో రంగులో మునుగుతున్నారే!
రంగురంగుల రంగేళి హోలీ..
ఎవరి రంగులెన్నైనా
మంచిని బాధించవు భేదించవు..
ఒడిలోని ప్రహ్లాదుడు క్షేమం..
వరప్రసాదిని హోళిక దగ్ధం..
వర్ణ వర్ణాల బతుకు బాటలో..
తెల్లని మనసుండాలని తెలిపిన కథ.
ముక్కంటి మంటన
మన్మథ దహనం మరో కథ.
ఇక ఈ రంగుల హంగులు నాకొద్దు..
ప్రకృతి ప్రేమికులారా రండి..!
వసంతాగమనం
తెచ్చింది మనకు
మనసుకు నచ్చే వర్ణా లెన్నో..
సూర్య కిరణాల
సప్తవర్ణాల నద్దుకొని,
చంద్రకళల కాంతులు
నింపుకుందాం.
కొత్త కథగా సాగుదాం.
-గడ్డం సులోచన
7702891559

లోకపురీతులు

1. పండితులనెవారు పాండిత్యమున్నను
మేధావి యంచును మెచ్చు కొన్న
చేరదీసినవారి చెంతకు చేరియు
చింతలు తీరంగ చేప్పు డనగ
సతియున్న వారైన మతిగతి దప్పుచు
మగువల కోరేటి మలినమనసు
అవమానమిడిచి అపుడపుడితరుల
కవితలు నావంచు కాలు దువ్వు
తప్పు నొప్పుకొనకనుండు తనకు తానె
తనకు మించిన వారేరి తగువు లాడ
తండ్రి గొప్పైన వారట తనయు డిట్ల
మనసు మార్చుకొన్ననుగాని మనిషియౌను.

పొలుసులు విసనట్టి పొలతులు కొందఱు
కోడళ్ళుయత్తలు కొలుపుల విని
అతిశయోక్తులను కల్పి అతివేగ నంటించు
గృహిణిలు కొందరు కృపను విడచి
కలహాలు పెట్టించి కాపురాలనుచీల్చు
మమతాను రాగాల మగువలేమొ
కలహ ప్రియుడుపరకాయప్రవేషము
తరుణుల మదిలోన తానె దూరి
తగవు లెట్టించె నారద తగదు మీకు
కరుణ మనసుల కురిపించె కాంతలేల
కఠిన పాషాణ హృదులయ్యి కదిలి రయ్య
పురుషులనుమించి అన్నింట పుడమి నేల
ఏపార్టి గెల్చిన ఏమొచ్చు జనులకు
మేలుజరుగుమాట మేడి పండె
కులవిభజనలచే కొట్లాటలేకదా
మతములమమతల మట్టుబెట్ట
మానవతేయను మామతమన్నట్టి
పార్టీల వలననే
ప్రజకు మేలు
మానవత్వమొకటె
మంచిని పెంచగ
దేశాభి వృద్ధియు తేలి కౌను
కలిసి కట్టుగ
పనిచేయ కలమి హెచ్చు
ఎట్టి పనినైన నందరు నిట్టె
చేసి
భారతావని బంగరు
బాటనడుచు
మమతలనుపంచుమనుషులె
మహినినేలు.
-సుదర్శనం వేణుశ్రీ.

ఆమని రంగులం

పిల్లలం మేం పిల్లలం
హరివిల్లుల రంగులం
రంగు రంగుల కలలం
స్వేచ్ఛగా విహరించే విహంగాలం!
రంగు రంగుల పువ్వులం
పువ్వుల్లోని కమ్మని మకరందాలం
సీతాకోక చిలుక వయ్యారాలం
రామచిలుక చిలిపి పలుకులం!.
ఆమని ఆహ్వానాల లే చిగురులం
వేకువలో వీచే పిల్ల తెమ్మెరులం
చందమామ చల్లని వెలుగులం
నింగిలో తారల మిల మిలలం!.
స్వేత వర్ణంలో దాగిన సప్త వర్ణాలం
మనసు మెచ్చే వన్నె వన్నెలం
హోలీ రంగుల్లో మెరిసిన అందాలం
సంస్కృతి సంప్రదాయాల బంధాలం!
(హోలీ పండుగ సందర్భంగా)
-పి.బక్కారెడ్డి
9705315250

సంచార నక్షత్రాలే

చూసే చూపుకు మినుగురులే
భుక్తికై చీకటిని చీల్చే జీవన
పోరాటమే.
ఒకచోట గుమిగూడినట్టే కనిపించవు
ఉషోదయం వేళ్ళ
వాటి కాంతి రేణువులంతైన.
చీకటిలో వెలుగులు విరజిమ్మే
సంచార నక్షత్రాలే
తళుకు తళుకుల మెరుపులే.
వాటిశ్రమకు ప్రతీకలు
అవి సంచార శ్రమజీవులే
శ్రమమెరుపుతో
కనులను ఆకర్షిస్తవి.
మనసులను మురిపిస్తవి
సమతుల్య పర్యావరణానికి.
జీవవైవిధ్య మనుగడకు సాక్ష్యం.
వాటి గమనమే
అంధకార విశ్వంలో
వెలుగుల స్పటికాలే.
-యరకల యాదయ్య.
9866468979.

మైక్రోస్కోప్ లో చూడాలి

అబ్బ ఎంత బాగా కట్టిండు రా
ఈ భవంతి
మెరిసిపోతుంది ఇంద్ర భవనంలా
చూస్తందుకు రెండు కళ్ళు చాలవు రా
ఒరేయ్ నీ కళ్ళు కూడా ఇవ్వరా
చూస్తాను
సరిగా చూడరా!
ఆ భవంతి పునాదులలో
పూరి గుడిసెలు ,చినిగిన బతుకులు
ఆకలి కేకలు ,బొక్క చిక్కిన బతుకులు
ఆర్తనాదాలు, నెత్తుటి వాగులు
ఆనవాలు కనిపిస్తలేవారా
మైక్రోస్కోప్ లో చూస్తే గాని
తెలిసేటట్టు లేదురా
-గుండెల్లి ఇస్తారి
9849983874

'వెలుగు పూల ఆకాశం' కవితా సంపుటి ఆవిష్కరణ



హైదరాబాద్, మార్చి 19: తెలంగాణ రచయితల వేదిక, కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డా. వాసాల వరప్రసాద్ కవితా సంపుటి 'వెలుగు పూల ఆకాశం' ఆవిష్కరణ మార్చ్ 23 ఆదివారం ఉ.10 గంటలకు వాగేశ్వరి డిగ్రీ కళాశాల, గీత భవన్ పక్కన కరీంనగర్లో జరుగుతుంది. ఆవిష్కర్త కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, డా. సలిమెల భాస్కర్, అధ్యక్షత సి. వి. కుమార్, విశిష్ట అతిథులు డా. కల్వకుంట్ల రామకృష్ణ, బూర్ల వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథులు అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, పి.యస్. రవీంద్ర. పుస్తక సమీక్ష పెనుగొండ బసవేశ్వర్, సమన్వయం మెరుగు ప్రవీణ్, బాలసాని కొమురయ్య. సాహితీ బంధువులందరూ హాజరు కావాల్సిందిగా ప్రార్థన..

మహిళను ఎదగనిద్దాం

నాకు నచ్చిన పుస్తకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

హైదరాబాద్, మార్చి 19:మహి ళను వంటింటికే పరిమితం చేయరాదని,మగవాడిలాగే మహిళ కూడా హృదయం మెదడు కలిగి ఉందని ,సమాజంలో మహిళ అన్ని రంగాల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ దోహదపడాలని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా॥నాళేశ్వరం శంకరం అన్నారు.భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ మరియు త్యాగరాయ గాన సభ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రోజున త్యాగరాయ గానసభలోని సంగీత కళా నాట్య వేదికలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో ముఖ్య అతిథిగా హాజరై వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన నాకు నచ్చిన పుస్తకం గ్రంథాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై మంది రచయితలు 30 మంది ప్రముఖ కవుల పుస్తకాలను తీసుకుని చక్కని విశ్లేషణ చేస్తూ అందించిన వ్యాసాల సమాహారమే ఈ పుస్తకమని, పరిశోధకులకు ముందు తరాల వారికి ఈ పుస్తకం చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కార గ్రహీత ,విజిటింగ్ ప్రొఫెసర్ కాంచనపల్లి గోవర్ధన రాజు మహిళా నీకు వందనం పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ సంకలనంలోని కవులు రాసిన కవితలు మహిళా ఉన్నతిని సాధించిన విజయాలని తెలుపుతున్నాయని అన్నారు.నేటి మహిళ ఎందులో నూ తక్కువ కాదని అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతూ ముందుకెళుతున్న మహిళలని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు.ఉదయం 9 గంటలకు గంప ఉమాపతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించగా 50 మంది కవులు పాల్గొని కవితా పఠనం చేశారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా మల్లెల విజయలక్ష్మి పాల్గొని చక్కని గానంతో సభికులను ఆహ్లాదపరిచారు.

అడ్మిన్:రమాదేవి
8985613123

సాహిత్యం, సామాజిక నిర్వహిస్తున్న
'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

హోలీ రంగుల కేళి

పండిపోయిన పాత జ్ఞాపకాలను
రాల్చివేసుకున్న శిశిరం
కొత్త చివురుల పల్లవులు
పూయించుకుని
కొత్తపూల నెత్తావుల
మత్తు గాలుల వీవనలు విసురుతూ
వసంతునికి
సుస్వాగత తోరణాలు కట్టింది.
రంగురంగుల పూలన్నీ
పొంగుగా విరబూయగా
కొమ్మ కొమ్మల చేరి కోయిలమ్మలు
సన్నాయి రాగాలు పాడగా
గున్నమావి లేలేత పూత తివాచీ
పరచగా
హోలీ రంగుల కేళీ ఆడుతూ
వసంతోత్సవం సందడి చేసింది
చిన్నా,పెద్దా, ధనిక,పేద
బేధం లేకుండా
కులమత బేధాల తేడా లేకుండా
చేయి చేయి కలుపుకుని
వన్నెచిన్నెల వర్ణాలన్నీ
కలియబోసుకుని ఇంటి లోగిళ్ళలో
ఆనంద తాండవ మాడింది
అందరి హృదయాల్లో
చిరునవ్వుల సిరుల విరులు
పూయించింది
-కొలచన విజయ భారతి
హైదరాబాద్

నూతన తేజం

నవ్యపథనీ ఈనూతనోత్సాహం
వయసుమీరు శిశిరనీ పండాకురాల్చ,
వసంత ఆగమనపు సోయగం
చిగురుటాకుల లేలేత చేతులతో
ప్రేమమీర పిలుచు ఆహ్వానంతో
ఆ హాయి సమీరపు వీవనలతో
మత్త కోయిలల కుహు రాగాలతో
మన్మథ బాణం సంధించి నటుల
మత్తు గొలుపు పూల పరిమళం
పూల తేనెల గ్రోలు మందార
మకరంద.
మంజీరా నాధాలతో గడుచు
తుమ్మెదలు
సొగసు వీణలు మీటుకు సొంపారగా
బల్ పసందైన ఈ పరువాల జాణ
కవి కలముకు అంది అందక .
ఊరించును ఉత్సాహపరచును
ఉన్మాదుల చేయు నీప్రేమ పిపాసి
తనివి తీరనిది ఈ మన్మథ చాపం
తనువు మనసు ఊగితూగును.
తన్మయా సందముతో సోలిపోవు
మది మంత్రినీచినట్టు స

భాషాభిమానంతో మాతృభాషను పరిరక్షించుకోవాలి

హైదరాబాద్, మార్చి 19: (నేటినిజం ప్రతినిధి): తెలుగు భాషలోని ఉత్తమ గ్రంథాలు చదువుతున్నప్పుడు మన భాష గొప్పదనం తెలుస్తుందని రాష్ట్ర ప్రణాళికామండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ఆబిడ్స్ తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ధర్మనిధి సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం సాయంత్రం

సభలో ప్రసంగిస్తున్న ముఖ్యఅతిథి డా॥ జి. చిన్నారెడ్డిగారు.

బైస దేవదాసుకు డా॥కె. అంజిరెడ్డి పురస్కారంతో సత్కరిస్తున్న డా॥ జె. చెన్నయ్య, జి.వి. శ్యాంప్రసాద్‌లాల్, ఎల్లూరి శివారెడ్డి, డా॥ జి. చిన్నారెడ్డి, సాహితీవేత్తలు డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య, మడుపు ప్రభాకరరావు, బి. గోపాలకృష్ణ, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మానాయక్ తదితరులు.

ద్యావనపల్లి సత్యనారాయణకు డా॥బి.ఎన్.శాస్త్రి పురస్కారం అందజేస్తున్న అతిథులు

మౌనశ్రీ మల్లిక్‌ను డా॥ తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు.

ఆచార్య గుండెడప్పు కనకయ్యకు ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు.



టి. రంగస్వామికు నారపరాజు రాఘవసీత పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు.

డా॥ తాళ్ళపల్లి యాదమ్మకు తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు.

డా॥ వి.శంకర్‌కు బూర్గుల రంగనాథరావు పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు

పరిషత్తు ప్రాంగణంలో గల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ భాషాభిమానంతో తెలుగు ప్రజలు భాషను పరిరక్షించుకోవాలని సూచించారు. విశ్వనాథ రచించిన వేయిపడగలు, భరద్వాజ రచన పాకుడు రాళ్ళు, సినారే రచన విశ్వంభర తదితర ఉత్తమ గ్రంథాలు తెలుగు భాషకు వన్నె తెచ్చాయని ఆయన అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ కె. అంజిరెడ్డి పేరిట నెలకొల్పిన పురస్కారాన్ని సీనియర్ సంపాదకులు బైస దేవదాసుకు, డాక్టర్ బి.ఎన్. శాస్త్రి పురస్కారాన్ని చరిత్ర పరిశోధకులు డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణకు, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారాన్ని ప్రముఖ కవి మౌనశ్రీ మల్లిక్‌కు ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారాన్ని, ఆచార్య గుండె డప్పు కన కయ్యకు, ఆచార్య నారపరాజు రాఘవసీత పురస్కారాన్ని, డాక్టర్ టి. శ్రీరంగ స్వామికి, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారాన్ని, రచయిత్రి డాక్టర్ తాళ్ళపల్లి యాకమ్మకు, బూర్గుల రంగనాథరావు పురస్కారాన్ని కవి, విమర్శకులు డాక్టర్ వి. శంకర్‌కు ప్రదానం చేసి సత్కరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, మహాత్మాజ్యోతిబాపూలే సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సయుక్త కార్యదర్శి జీ.వి. శ్యాంప్రసాద్‌లాల్, సాహితీ వేత్తలు డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య, మడుపు ప్రభాకరరావు, బి. గోపాలకృష్ణ, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మానాయక్ పాల్గొన్నారు.

మహిళలకు ఆనంద నిర్వచనాన్ని మార్చే మహిళ

జెట్టీ డాడ్సన్ (పి.హెచ్.డి.), జననం 1929, విచిటా, అమెరికా ఆ కాలంలో పెరిగినప్పుడు, లైంగిక విషయాలపై స్వేచ్ఛగా చర్చ చేయడం నిషిద్ధమని భావించబడేది. రూఢీవాది కుటుంబంలో పెరిగిన బేటీ త్వరగానే గ్రహించుకున్నారు, ఎందుకంటే ఆకాంక్ష మరియు ఆత్మసంతృప్తి సంబంధిత ప్రశ్నలకు మౌనమో లేదా కఠిన ప్రతిస్పందనలు వస్తాయి. చిన్నప్పటి నుంచే ఆమెకు చిత్రకళపై ఆసక్తి ఉండేది మరియు 18 ఏళ్లప్పుడు ఆమె ఫ్యాషన్ ఇలస్ట్రేటర్‌గా కుటుంబ ఆదాయానికి సహాయం చేయడం మొదలుపెట్టింది.

1950లో న్యూయార్క్‌కి వెళ్లిన తర్వాత, డాడ్సన్ న్యూయార్క్ ఆర్ట్ స్టూడెంట్స్ లీగ్‌లో ప్రఖ్యాత చిత్రకారుడు ఫ్రాంక్ జె. రైలీ గారి మార్గదర్శకత్వంలో అధ్యయనం చేసి, ఫిగర్ డ్రాయింగ్‌లో నైపుణ్యం అభివృద్ధి చేసుకున్నారు. ప్రారంభంలో ఆమె కాముక కళను ప్రదర్శించి చిత్రకళలో పేరు సంపాదించుకుంది, అయినప్పటికీ ప్రధాన ప్రవాహంలో తగిన గుర్తింపు పొందలేదు. ఆమె సంప్రదాయ సాంకేతికతలను ధైర్యంగా మహిళల లైంగిక వ్యక్తీకరణ చిత్రణతో అనుసంధానించింది. న్యూయార్క్ యొక్క సృజనాత్మక మరియు ప్రత్యామ్నాయ సంస్కృతిలో అడుగుపెట్టుతూ, ఆమె మహిళలపై ఉన్న సామాజిక బంధనాలను ప్రశ్నించడం ప్రారంభించింది. ఆ సమయంలో



అలాంటి చిత్రాలపై తరచూ సెన్సార్ విధించ బడింది. తర్వాత, ఆమె కళాత్మక దృష్టికోణం మరియు లైంగిక విద్యాభిరుచుల సమ్మేళనంతో, మహిళా శరీర నిర్మాణం మరియు లైంగికతకు సులభ ఆమోదం మరియు అవగాహనను సృజనాత్మక భావవ్యక్తీకరణ ద్వారా అభివృద్ధి చేసింది.

డాడ్సన్ ఒక ప్రకటన రంగంలోని వ్యక్తితో వివాహం చేసుకున్నాడు, కానీ లైంగిక అసమ్మతుల కారణంగా వారి సంబంధం విడాకులతో ముగిసింది. 20వ శతాబ్దం మధ్యలో అమెరికాలో, ముఖ్యంగా మహిళలకు, విడాకును

ఒక పెద్ద సామాజిక కలంకంగా పరిగణిం చేవారు. మరోవైపు, 1960-70ల దశకంలో పురుష ఆధిపత్య కళారంగంలో ఆమె కాముక అంశాల ఆధారిత కళకు విస్తృత గుర్తింపు లభించలేదు మరియు దానిని అశ్లీలత శ్రేణిలో ఉంచారు. ఆమె యొక్క రియలిస్టిక్ శైలికి ఆ కాలంలోని ఏబ్స్ట్రాక్ట్ కళా ధోరణులతో సరిపోలటం జరగలేదు, అందువల్ల ఆమె గుర్తింపు పరిమితం అయింది. కళారంగంలో స్థిరత్వం సాధించుకోలేక, ఆమె స్వతంత్ర అండర్‌వేర్ ఇలస్ట్రేటర్‌గా పని చేయడం ప్రారంభించింది. ఈ పని ఆమె సృజనాత్మకతను సంతృప్తికరంగా భావించలేక పోయినా, జీవనోపాధికి అవసరం అయ్యింది. ఆమె అండర్‌వేర్ ప్రకటనలతో పాటు పిల్లల పుస్తకాల కోసం చిత్రాలు సృష్టించింది మరియు 1960లలో ఎస్క్వైర్ మరియు ప్లేబోయ్‌కి కూడా పని చేసింది. కానీ, తర్వాత ఆమె ఈ మాగజైన్లను మహిళలను పురుషుల దృష్టిలో కేవలం ఒక వస్తువుగా చూపిస్తున్నాయనే చెప్పి, ప్లేబోయ్‌పై విమర్శించింది.

1960ల దశాబ్దం మధ్యలో విడాకుల తరువాత, డాడ్సన్ వారు "లైంగిక ఆత్మ అన్వేషణ" ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ ప్రయాణం సంప్రదాయ, లైంగిక రహిత వివాహం నుండి ఆత్మ అన్వేషణకు అంకితం చేసిన జీవితం వరకు విస్తరించింది. వ్యక్తిగతంగా లైంగిక ఒత్తిడి మరియు సామాజిక విమర్శలను ఎదుర్కొన్న అనుభవం వారి హృదయంలో జీవితాంతం లైంగిక స్వాతంత్ర్యానికి అంకిత భావాన్ని సృష్టించింది, ఇది తరువాత వారి మొత్తం జీవితానికి కేంద్ర బిందువుగా మారింది.

బేటీ డాడ్సన్ యొక్క వ్యక్తిగత పోరాటాల వల్ల ఆమె "బాడీ సెక్స్" అనే వర్క్‌షాప్‌లను ప్రారం భించడానికి ప్రేరణ పొందింది. ఇవి మహిళల లైంగికతపై ఉన్న దృక్కోణాన్ని కొత్తగా నిర్వచిం చాయి. ఈ వర్క్‌షాప్‌లలో, డాడ్సన్ కథ చెప్పే తంత్రాల ద్వారా మహిళలను లైంగిక సిగ్గు రహితంగా మారేందుకు సహాయం చేశారు. ఈ సెషన్లలో మహిళలకు భద్రమైన మరియు విచారణ రహిత వాతావరణం అందేది, అక్కడ వారు తమ స్వంత శరీరాన్ని అన్వేషించుకోవచ్చు, నేరభావం లేకుండా ఆనందాన్ని అనుభవించవచ్చు. ఈ నవీన దృష్టికోణంలో భగశెఫ్ ఉత్తేజన, హిటా మ్యాజిక్ వాండ్ (వైబ్రేటర్), ప్రత్యేక లోహపు రెస్టింగ్ డిల్డో, సచేత శ్వాస మరియు శ్రోణి కదలికలు వంటి అంశాలు ఉన్నాయి, ఇవి ఆత్మసంతృప్తిని పెంచ డానికి రూపొందించబడ్డాయి. శాస్త్రీయ పరిశోధన కూడా వారి పద్ధతికి గుర్తింపు ఇచ్చింది; ఈ పద్ధతుల సహాయంతో ఇప్పటివరకు ఎప్పుడూ పరమ సుఖాన్ని పొందలేని 93% మహిళలు ఆ అనుభవాన్ని పొందారు. మహిళలకు తమ శరీరాన్ని అర్థం చేసుకోవడం మరియు ప్రేమ అభివృద్ధి చేయడం నేర్పిస్తూ, డాడ్సన్ వారు వారిని ఆ సామాజిక బంధనాలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేశారు.

బాల్య కాలం నుండి అనేక మహిళలకు నేర్పిస్తారు, తమను తాము స్పర్శించడం సిగ్గు లేదా అపశబ్దం అని. డాడ్సన్ తెలుసుకున్నారు, ఈ ఆత్మ-అవమానం లైంగిక స్వాతంత్ర్యానికి పెద్ద అడ్డంకి. తమ గతాన్ని ఎదుర్కొని, తమకు కావలసిన విధంగా తమను తాము అంగీకరించడం ద్వారా, అవి అనేక మహిళలకు ప్రేరణగా మారాయి. వారి వర్క్‌షాప్‌లు కేవలం పద్ధతులు నేర్పించడంలోనే పరిమితం కాకుండా, జీవితాంతం నిలిచిన ఆత్మ-పరిమితులను అధిగమించి గర్వం మరియు స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందే మార్గంగా ఉన్నాయి. డాడ్సన్ అన్నారు, మోస్తుమైథున్ సిగ్గు యొక్క విషయం కాదని అది సహజసిద్ధమైన మరియు శక్తివంతమైన స్వ-సంరక్షణ యొక్క భాగం, దీని ద్వారా మహిళలు తమ శరీరాన్ని ఆనందం మరియు శక్తి యొక్క మూలంగా గుర్తించగలుగుతారు.

బాల్య కాలం నుండి అనేక మహిళలకు నేర్పిస్తారు, తమను తాము స్పర్శించడం సిగ్గు లేదా అపశబ్దం అని. డాడ్సన్ తెలుసుకున్నారు, ఈ ఆత్మ-అవమానం లైంగిక స్వాతంత్ర్యానికి పెద్ద అడ్డంకి. వారి వర్క్‌షాప్‌లు కేవలం పద్ధతులు నేర్పించడంలోనే పరిమితం కాకుండా, జీవితాం తం నిలిచిన ఆత్మ-పరిమితులను అధిగమించి గర్వం మరియు స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందే మార్గంగా ఉన్నాయి. డాడ్సన్ చెప్పారు, మోస్తుమైథున్ సిగ్గు యొక్క విషయం కాదని, అది సహజ సిద్ధమైన మరియు శక్తివంతమైన స్వ-సంరక్షణ యొక్క భాగం, దీని ద్వారా మహిళలు తమ శరీరాన్ని ఆనందం మరియు శక్తి యొక్క మూలంగా గుర్తించగలుగుతారు. డాడ్సన్ యొక్క వ్యక్తిత్వంలో ఒక ఆకర్షణీయమైన, కానీ తక్కువ ప్రభావితమైన వైఖరి ఉంది. వర్క్‌షాప్‌లలో తమ శరీరాన్ని "సర్వోత్తమ మిత్ర"గా పరిచయం చేయడం లేదా ప్రధానధార నారివాద గ్రంథాలపై తేలికపాటి విమర్శలు చేయడం ద్వారా, ఆమె చతురబుద్ధి మహిళల్లో ఏర్పడిన లైంగిక సిగ్గును అధిగమిం చడంలో సహాయం చేసింది. ఆమె హాస్యభరిత శైలితో, ఆమె శిక్షణలు మరింత సులభంగా అంగీకరించబడ్డాయి మరియు మహిళలు ఈ విషయాన్ని తెలుసుకున్నారు, వారు లైంగిక నిరోధంతో పోరాడేటప్పుడు ఒంటరిగా లేరు.

ఒక సమాజంలో ఎక్కడ స్త్రీ లైంగికతపై కఠిన నిబంధనలు విధించి, అపరాధభావం భారాన్ని నింపినప్పుడు, అక్కడ డాడ్సన్ గారి మోస్తుమైథున్, పరమ సుఖం మరియు స్వ-ప్రేమంపై ఉచిత చర్చలను విప్లవాత్మకంగా, ప్రమాదకరంగా పరిగణించారు. చర్చలో క్రీస్తీయ మరియు పితృస్వామ్య విలువలతో నిండి ఉన్న అమెరికాలో, సెక్స్ కేవలం వివాహంలో మరియు సంతానం ఉత్పత్తికి మాత్రమే చేయబడాలని, ఈ సరిహద్దు వెలుపల ఉన్న అంశాలను అనుమాన దృష్టితో చూడాలని దీర్ఘకాలిక నమ్మకం ఉండేది. సామాజిక విలువలు మరియు పితృస్వామ్య సంస్థతో పోరాటం చేస్తున్నప్పటికీ, డాడ్సన్ గారి ప్రయాణం వ్యక్తిగత పోరాటం కూడా అయింది. అది సాంస్కృతిక దమన కారణంగా మహిళల్లో లోతుగా పెరిగిన లజ్జను గూర్చి. ఆమె ఇంటర్వ్యూలలో, ఆమె తన లైంగిక అవగాహన ప్రారంభ కాలంలో అనుభవించిన అపరాధభావం మరియు ఆత్మ-సందేహాలను పంచుకున్నారు.

1970ల దశాబ్దం ప్రారంభంలో, బాడీ సెక్స్ వర్క్‌షాప్‌లు కొన్నిసార్లు వివాదాస్పదంగా పరిగణింపబడ్డాయి. ప్రారంభంలో, కొన్ని నారీవాద సంస్థలు ప్రశ్నించారు. సార్వజనిక మోస్తుమైథున్ మరియు కామసుఖంపై చర్చించడం నారీవాద సిద్ధాంతాలకు సరిపోతుందా.. కొందరు వాటిని విముక్తి చిహ్నంగా పరిగణించారు, మరికొందరు వాటిని తక్కువగా లేదా అతివాదంగా భావించారు. డాడ్సన్ నారీవాదంతో అనుసంధానమయ్యి ఉన్నప్పటికీ, ఆమె లైంగిక సుఖం మరియు వైబ్రేటర్ ఆధారిత వర్క్‌షాప్‌లు, పోర్నోగ్రఫీ మరియు తెరవెనుక చిత్రీకరణలను దోపిడి రూపంగా భావించే నారీవాద సమూహాలకు సరిపోలలేదు. 1973లో నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ వీమెన్ (NOW)) సమావేశంలో, వుల్వా ఆధారిత స్లైడ్‌షోను ప్రదర్శించిన తర్వాత కొందరు విమర్శించారు, మరికొందరు వైబ్రేటర్ ప్రదర్శనకు మద్దతు ఇచ్చారు. ప్రధాన ప్రవాహ సమాజం, మహిళల లైంగికతను కేవలం వివాహం మరియు సంతానం ఉత్పత్తికి పరిమితం చేసిన నిబంధనలను సవాలు చేస్తుందని భావించి, ఆమె పనిని అనైతికంగా పరిగణించి తిరస్కరిం చింది.

ఈ కారణంగా, ఆమె తొలి పుస్తకం 'లిబ్రేటింగ్ మాస్టర్బేషన్' (1973) ను ప్రధాన ప్రవాహంలోని ప్రచారకులు తిరస్కరించారు, అందువల్ల ఆమె తాను మాత్రమే ప్రచురించాల్సి వచ్చింది. 'సెక్స్ ఫర్ వన్' (1987) బెస్ట్సెల్లర్ అయినప్పటికీ, దాని విషయాన్ని సెన్సార్షిప్ మరియు "ప్రత్యేక వర్గానికి" లేదా "అనుచిత"ంగా పరిగణించారు. ఆమె తనపై చేసిన ఇఇఉ అధ్యయనంలో, మోస్తుమైథున్ యొక్క ధ్యాన సంబంధిత ప్రభావాలను వైద్య రంగం నిర్లక్ష్యం చేసింది, దీనివల్ల మహిళల లైంగిక ఆరోగ్యం చారిత్రకంగా నిర్లక్ష్యం అయింది. అశ్లీలత చట్టాల కారణంగా ఆమె వర్క్‌షాప్‌లు మరియు స్పష్టమైన విషయాలకు కూడా చట్టపరమైన సమస్యలు ఏర్పడ్డాయి. సంస్థాత్మక మద్దతు లేకపోవడంతో, ఆమె ప్రచారం ప్రధానంగా వర్క్‌షాప్‌లు మరియు ప్రత్యక్ష అమ్మకాలు ద్వారా జరిగింది.

ఆమె తన పనిలో వికలాంగమైన మహిళలకు కూడా స్థానం ఇచ్చింది. ఒక తెలుపు చర్మం గల మహిళగా ఆమెకు కొన్ని సామాజిక ప్రత్యేక హక్కులు లభించినప్పటికీ, ఆమె పితృస్వామ్య వ్యవస్థతో పోరాడాల్సి వచ్చింది. ఆమె తన విధానాలను **'లిబ్రేటింగ్ మాస్టర్బేషన్: ఏ మెడిటేషన్ ఆన్ సెల్ఫ్-లవ్' మరియు 'సెక్స్ ఫర్ వన్: ది జోయ్ ఆఫ్ సెల్ఫ్-లవింగ్'** అనే పుస్తకాలలో వివరించింది, ఇవి అంతర్జాతీయ బెస్ట్సెల్లర్‌గా గుర్తింప పొంది ఎన్నో భాషల్లో అనువదించబడ్డాయి. ఆమె **'మై రొమాంటిక్ లవ్ వార్స్'** మరియు **'సెక్స్ బై డిజైన్'** వంటి అనేక ఆత్మకథలు కూడా రాశారు, ఇవి ఆమె వ్యక్తిగత పోరాటం, కళాత్మక ప్రయాణం మరియు లైంగిక స్వాతంత్ర్యంపై ఆమె అచంచల ప్రతిబద్ధతను ప్రతిబింబిస్తాయి. ఈ పుస్తకాలు కేవలం మోస్తుమైథున్ అంశాన్ని తెరపైకి తీసుకురాలేక, మహిళలను దశాబ్దాల పాటు అమర్చబడిన లైంగిక విద్య నుండి విముక్తి పొందే నిర్దిష్ట మార్గాన్ని చూపించాయి.

డాడ్సన్ తన కార్యకలాపాల కోసం పుస్తకాల అమ్మకం మరియు వర్క్‌షాప్‌ల ద్వారా నిధులు సేకరించారు, కానీ ఆర్థిక అస్థిరతను ఎదుర్కొనాల్సి వచ్చింది. ఆమె పోరాటం కేవలం సాంస్కృతిక వ్యతిరేకతల వరకూ మాత్రమే పరిమితం కాదు. ఆమెను సంస్థాగత అడ్డంకులు మరియు సెన్సార్‌షిప్‌తో పోరాడాల్సి వచ్చింది. 1980ల దశకంలో మెయిల్ ఆర్డర్ ద్వారా వైబ్రేటర్లను విక్రయించేటప్పుడు, ఆమె పోస్టు విభాగం యొక్క కఠిన నియంత్రణను అధిగమించేందుకు వాటిని "మసాజర్"గా లేబుల్ చేసి, విద్యాసంబంధిత పుస్తకాలను జతచేసింది, దీని వలన అవి ఆరోగ్య పరికరంగా భావించబడ్డాయి. అంతర్జాతీయ ప్రదర్శనలలో కామ్యూక కళాఖండాలు జప్తయ్యాక, ఆమె అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ (ACLU)తో కలిసి కళాత్మక వ్యక్తీకరణ హక్కుల కోసం చట్టపరమైన పోరాటం చేసింది.

అయినప్పటికీ, ఆమె తన అభిప్రాయాలపై స్థిరంగా నిలిచింది. ఆమె అభిప్రాయం ప్రకారం, ఆమె పని కేవలం వ్యక్తిగత ప్రయత్నంగా కాకుండా, పితృస్వామ్య నియంత్రణ మరియు దమనానికి వ్యతిరేకంగా చేసే ప్రతిఘటనగా ఉంది. ఆమె నినాదం "చక్కటి పరమ సుఖం, చక్కటి ప్రపంచం" అని ఉంచారు. ఆమె ప్రకారం, ప్రతి మోస్తుమైథున్ అనుభవం ఒక తిరుగుబాటుగా ఉంటుంది. ప్రతి సారి ఒక మహిళ తన కోరికలను పూర్తిగా అంగీకరిస్తే, ఆమె శతాబ్దాలుగా మహిళలను శాంతంగా, అణచివేయడానికి రూపొందించిన ఆ దమనకారక నిర్మాణాలను బలహీన పరుస్తుంది.

సాంప్రదాయ లైంగిక దృష్టికోణ అయినా లేదా ప్రధాన ప్రవాహ నారీవాద భావన అయినా, డాడ్సన్ వాటిపై తన నిర్భీకమైన, తరచూ హాస్యభరిత విమర్శల కోసం గుర్తించబడతారు. ఆమె, ఇవ్ ఎన్‌సలర్ యొక్క **'ది వెజైనా మోనాలాగ్స్'** వంటి రచనలను గట్టిగా విమర్శిస్తూ, వాటిలో మహిళల లైంగికతను సంకుచితంగా, పురుష వ్యతిరేక దృక్కోణంలో పరిమితం చేయబడిందని పేర్కొన్నారు. ఆమె అభిప్రాయం ప్రకారం, రాజకీయ హస్తక్షేపం లేదా సాధారణ నైతిక నిర్ణయాల బాటలో కాకుండా, లైంగిక అనుభవాలను సంపూర్ణంగా అంగీకరించాలి. సాంప్రదాయ లైంగిక విద్యలో మహిళల పట్టింపైన అంశాలను సవివరం గా చర్చిస్తూ, ఆత్మసుఖం యొక్క భావోద్వేగ మరియు మానసిక లాభాలపై దృష్టి పెట్టారు. డాడ్సన్ చేసిన ఈ పిలుపు, మోస్తుమైథున్ ఆత్మ-ప్రేమ మరియు పితృస్వామ్య నియంత్రణకు వ్యతిరేకమైన ప్రతిఘటనగా ఉంటుంది, అది ఈ రోజూ లైంగిక చికిత్స మరియు నారీవాద సాహిత్యంలో కొత్త దృక్కోణాలకు ప్రేరణ ఇస్తోంది.

70వ, 80వ దశకాల్లో, వృద్ధాప్యంలో కూడా ఆమె లైంగికతపై విస్తృతంగా రచనలు చేసి, వయసు

పెరిగితే లైంగిక కోరికలు మాయమవుతా యని భావనను తిరస్కరించారు. ఆమె వైబ్రేటర్‌ను కేవలం ఆనంద సాధనంగా కాకుండా, లైంగిక ఆరోగ్యం మరియు సజీవతను కొనసాగించడానికి పరికరంగా ప్రచారం చేసింది. మెనోపాజ్, యోని సంకోచం మరియు హార్మోనుల మార్పులపై (ఉదా: టెస్టోస్టెరోన్ క్రీమ్ వినియోగం) ఆమె స్పుటంగా చర్చిస్తూ, వృద్ధ మహిళల శరీరానికి సంబంధించిన అనేక నిషిద్ధ అంశాలను ఎత్తి చూపించారు. డాడ్సన్, సౌందర్య పరిశ్రమ నుంచి పోర్న్ పరిశ్రమ దాకా, వాణిజ్య లాభాల కోసం మూలధనవాదం ద్వారా భద్రత లేని మహిళల శోషణపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. వియత్నాం యుద్ధ సమయంలో, ఆమె నిరసన ప్రదర్శనలలో పాల్గొని, తమ ప్రసంగాలలో సైన్యవాదాన్ని పితృస్వామ్య హింసతో అనుసంధా నించింది. ఆమె లైంగిక పనిని నేరముగా పేర్కొన దం పై వ్యతిరేకంగా, సెక్స్ వర్కర్లు మరియు పోర్న్ కళాకారులతో కలిసి వారి అనుభవాలను ప్రధాన ధారల చర్చలోకి తీసుకురావాలని ప్రయత్నించింది.

వారి వర్క్‌షాప్‌లలో, కాలక్రమేణా వారి శారీరక మరియు భావోద్వేగ అంశాల ప్రకారం, సమలైంగిక మహిళలు మరియు నాన్-బైనరీ మహిళలపై కూడా దృష్టి పెట్టబడింది. తృప్తిపక్షం లేదా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై ఆమె కొంత ఆలస్యంగా మాత్రమే దృష్టి పెట్టింది మరియు ఈ ట్రాన్స్ అనుభ వాలకు తగినంత స్థలం లభించలేదని అంగీకరిం చింది. ఆమె యువ కార్యకర్తలను తమ పని ముందుకు తీసుకెళ్లాలని కోరింది. 1980, 1990ల దశకాల్లో, ఆమె LGBT+ కార్యకర్తలతో కలిసి పనిచేసి సురక్షిత లైంగిక సంబంధాలను ప్రోత్సహించింది. ఆమె రచనలో, లైంగిక స్వాతంత్ర్యంతో పాటు సురక్షి తతను నిర్ధారించుకోవాలని, కండోమ్ వినియోగం మరియు పరస్పర ఆనందంపై ప్రత్యేకంగా ఉత్సాహం వ్యక్తం చేసింది.

డాడ్సన్ 1990ల దశకంలో యూరప్ మరియు ఆస్ట్రేలియాలో **'బాడీ సెక్స్'** సెషన్లు నిర్వహించింది, అక్కడ ఆమె తన విధానాన్ని సాంస్కృతిక సందర్భాల ప్రకారం సవరించింది. స్వీడన్‌లో, ఆమె లైంగిక శిక్షకులతో కలిసి తన పని ప్రజారోగ్య ప్రచారంలో భాగస్వామ్యం చేసింది. జపాన్‌లో కఠినమైన అశ్లీలత చట్టాల కారణంగా అయినప్పటికీ, ఆమె పుస్తకం **'సెక్స్ ఫర్ వన్'** అక్కడి నారీవాదాల్లో రహస్యంగా ప్రాచుర్యం పొందింది. ఆమె 1999లో తన వెబ్‌సైట్‌ను ప్రారంభించి, మోస్తుమైథున్‌పై డౌన్లోడ్ చేసుకోవడానికి అనుకూలమైన మార్గదర్శికాను అందుబాటులో పెట్టింది. ఆమె ఆన్లైన్ కమ్యూనిటీలను ప్రశంసించింది, ఎందుకంటే అవి లైంగిక విద్యను ప్రజాస్వామ్యంగా మార్చడంలో సహాయపడతాయని, అలాగే అల్గోరిథం ఆధారిత పోర్న్ వ్యసనాల ప్రమాదాలపై హెచ్చరిక ఇచ్చాయి.

ఆమె 80వ దశకంలో, పర్యావరణ హాని లైంగిక ఆరోగ్యంపై చూపే ప్రభావాల గురించి ఆందోళన వ్యక్తం చేసింది. ఉదాహరణకు, విషపూరిత పదార్థాల వల్ల జనన సామర్థ్యంపై పడే ప్రభావం. ఆమె టికంవు అభివృద్ధి మరియు లైంగిక సంక్షేమాన్ని కలిపే ఎకో-సెక్స్యువల్ కార్యక్రమాలకు ఆర్థిక మద్దతు అందించింది. సెక్స్-టాయ్ పరిశ్రమలో ప్లాస్టిక్ వ్యర్థాలపై విమర్శ చేస్తూ, ఆమె బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులు మరియు పునర్వినియోగయోగ్య పరికరాలను ప్రోత్సహిం చడాన్ని మద్దతు ఇచ్చింది. COVID-19 మహమ్మారి సమయంలో, ఆమె బాడీ సెక్స్ సెషన్లను జూమ్‌లో నిర్వహించడం మొదలుపెట్టింది, దీనివల్ల అవి ప్రపంచవ్యాప్తంగా మరింత అందుబాటులో వచ్చాయి మరియు ఆమె ఆన్లైన్ పాల్గొనడానికి సరైన విధానాలను అభివృద్ధి చేసింది.

ప్రముఖత సంపాదించినప్పటికీ, ఆమె విలా సాన్ని నిరాకరించి, సాధారణ జీవితం సాగిస్తూ న్యూయార్క్‌లోని అద్దె అపార్ట్‌మెంట్‌లో నివసించిం ది. తక్కువ ఆదాయం ఉన్న మహిళల వర్క్‌షాప్‌లకు ఆర్థిక మద్దతు అందించడాన్ని ఆమె ప్రాధాన్యత ఇచ్చింది. ఆమె తన పుస్తకాలు మరియు కార్యక్రమాల ద్వారా సంపాదించిన ఆదాయాన్ని, కాపిటలిస్టిక్ ప్రమాణాలను సవాలు చేస్తూ, తన సహచరులతో సమానంగా పంచుకుంది.

బేటీ డాడ్సన్ యొక్క దూరదృష్టి కలిగిన సహాయంతో, లైంగిక విద్య, కార్యాచరణ మరియు కళాత్మక రంగాల్లో భవిష్యత్ తరాలకు కొత్త మార్గాలు తెరుచుకున్నాయి. ఆమె సిద్ధాంతాలు సెక్స్-పాజిటివ్ నారీవాదానికి పునాది వేస్తాయి. ఇక్కడ మహిళా సాధికారత మరియు లైంగిక స్వాతంత్ర్యాన్ని తప్పనిసరిగా గుర్తించవలసినవి. ఆధునిక లైంగిక విద్యలో ఆనందం మరియు సమ్మతి గురించి చర్చ జరుగుతున్నప్పుడు, మహిళా- అనుకూల సెక్స్-టాయ్స్ మరియు సాహిత్యంతో ఆమె ప్రభావం స్పష్టం అవుతుంది. ఆమె పద్ధతుల సైంటిఫిక్ ఆధారిత మరియు అంతర్జాతీయ గుర్తింపు కారణంగా, ఆమె ప్రభావం అకాడమిక్ మరియు ప్రజాదరణ పొందిన చర్చల్లో ప్రేరణా త్మకంగా నిలుస్తుంది.

బేటీ డాడ్సన్ విధానాల ప్రభావవంతతను చాలామంది శాస్త్రీయ అధ్యయనాలు నిరూపించా యి. ది సైంటిఫిక్ వరల్డ్ జర్నల్ మరియు ఖఒూూ రాఔఇ వంటి ప్రఖ్యాత పత్రికల్లో ప్రచురించబడిన కఠినమైన పరిశోధనల ప్రకారం, ఆమె సమగ్ర దృక్కోణం మహిళలలో ఆర్గాజం రేటును గణనీ యంగా పెంచుతుందని, అలాగే లైంగిక దమనంతో సంబంధం ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఒక ప్రభావవంతమైన మోడల్‌ను అందిస్తున్నది. అంతర్జాతీయ స్థాయిలో, సంస్థలు మరియు ఉపాధ్యాయులు ఆమె పద్ధతులకు సూచనలు ఇస్తున్నారు, దీని వలన ఆమె పనితీరు యొక్క మార్పిడి సామర్థ్యం మరియు ప్రాసంగికత మరింత బలపడింది. ఆమె ప్రభావం వలన విద్యా మరియు ప్రజాదరణ పొందిన రెండు స్థాయిలలో లైంగిక ఆరోగ్యంపై చర్చల్లో ప్రేరణాత్మక శక్తి సృష్టించ బడింది. డాడ్సన్

ప్రభావం కేవలం పుస్తకాలు మరియు వర్క్‌షాప్‌ల వరకూ మాత్రమే పరిమితం కాలేదు. ఆమె అనేక డాక్యుమెంటరీలు, టెలివిజన్ షోలు (ఉదాహరణకు, నెట్‌ఫ్లిక్స్‌లో **'ది గూప్ ల్యాబ్'** లోని ప్రఖ్యాత భాగం) మరియు ఇంటర్వ్యూలలో కనిపించింది, అక్కడ ఆమె నిర్భయమైన శైలి మరియు హాస్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమె మీడియా ఉనికి వల్ల, మోస్తుమైథున్, ఆర్గాజం మరియు మహిళల లైంగిక సంతృప్తిపై చర్చలు సాధారణంగా మారటంలో పెద్ద పాత్ర పోషిం చాయి. న్యూయార్క్ యూనివర్సిటీ ఫెల్స్ లైబ్రరీ అండ్ స్పెషల్ కలెక్షన్స్‌లో ఆమె రచన